Follow: @ANNTELUGU

ANN తెలుగు

18-04-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 137 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## కేంద్రానికి బిగ్ షాక్

### వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు స్టేటస్ కో

తమ నిర్ణయంపై వారంలోగా అభిప్రాయాలను తెలపాలన్న సుప్రీం కోర్టు

వక్ఫ్ బై యూజర్ నిబంధనను డీనోటిఫై చేయరాదని ఆదేశం

ఎలాంటి నియామకాలు చేపట్టొద్దన్న సర్వోన్నత న్యాయస్థానం

**మహా :** పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు గురువారం కీలక ఆదేశాలు ఇచ్చింది. పలు వివాదాస్పద క్లాజ్ లతో కూడిన వక్ఫ్ చట్టంపై దాఖలైన 73 పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ఇవాళ దీనిపై ముందుకెళ్లొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే తమ ఆదేశాలపై అభిప్రాయం చెప్పాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మిగతా 2లో

**టాప్ న్యూస్**

## అవును కవిత రౌడీయే



- అందుకే ఢిల్లీకి వెళ్ళి లిక్కర్ స్కాం చేశారు
- బీఆర్ఎస్ హయాంలో విక్రయించిన భూములపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

02

## వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దేశమంతా దోచుకుంటున్నారు



- తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది
- అక్బరుద్దీన్, రేవంత్ చెప్పాలి
- వక్ఫ్ సవరణ చట్టంపై వర్క్ షాప్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

02

## ప్రభుత్వాన్ని కూల్చాలన్న ఆలోచన లేదు



- ప్రజలే గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి
- ప్రజలు వాస్తవాలేమిటో గ్రహించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



# జపాన్‌లోనూ రేవంత్ దూకుడు

### తెలంగాణలో మరో భారీ పెట్టుబడి

ఫ్యూచర్ సిటీలో కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు

ప్రాజెక్ట్ మొదటి దశలో 600ఎకరాల్లో పార్క్ అభివృద్ధి

వ్యాపార దిగ్గజం మారుబెనీతో రూ. 5వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందం

65 దేశాల్లో మారుబెనీ కంపెనీ కార్యకలాపాలు

తొలి దశలో వేయి కోట్ల పెట్టుబడి.. 30 వేల ఉద్యోగాలు

తెలంగాణలో పెట్టుబడులకు.. ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని భరోసా

**మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టుబడుల వేటలో దూకుడుమీదున్నారు. తన బ్రాండ్ ఎంప్లాయ్ మెంట్ అని ప్రకటించుకున్న సీఎం ఉద్యోగాల కల్పనే కాదు.. ఎకానమీని కూడా చక్కదిద్దుతున్నారు. తెలంగాణను పెట్టుబడుల స్వర్గదామంగా తీర్చిదిద్దుతుండడంతో పెట్టుబడిదారులు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. తొలిరోజే జపాన్ పర్యటనలో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. మిగతా 2లో

### సీఎం రేవంత్ విజన్‌కు మారుబేని బిఈవో ఫిదా

తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది

## ప్రజల వద్దకే అధికారులు

### భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంకల్పం


దేశంలోనే రోల్ మోడల్‌గా భూ భారతి

భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు.. భూ అక్రమార్కుల భరతం పడతాం

భూభారతి ప్రారంభంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో లాంఛనంగా ప్రారంభం

నేడు ఆదిలాబాద్, ములుగు జిల్లాలకు మంత్రులు పొంగులేటి, సీతక్క



**నారాయణపేట, మహా :** భూ సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చులేకుండా పరిష్కరించే విధానం నిరంతర ప్రక్రియగా సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ను గురువారం నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం కాజీపూర్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, దేశంలో 2025 భూ భారతి చట్టం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. మిగతా 2లో

## రాహుల్ గాంధీపై ఈడీ చర్యలు అన్యాయం

### మోడీ సర్కార్ కక్షపూరితంగా పని చేస్తోంది

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తుంది

టీపీసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్

**మహా :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ తన చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకటే, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. మిగతా 2లో



## పుప్పాలగూడ పరిసరాల్లో.. 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

### 5 లక్షల మంది యువతకు ఉపాధి.. మొదటి దశలో ఏర్పాటు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశమైన మంత్రులు దుదిళ్ళ, పొంగులేటి



**హైదరాబాద్, మహా :** పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. మిగతా 2లో

## మందుబాబులకు బ్యాడ్ న్యూస్

- తెలంగాణలో పెరగనున్న లిక్కర్ ధరలు!
- ఇప్పటికే బీర్ల ధరలను భారీగా పెంచిన ప్రభుత్వం
- లిక్కర్ ధరలను పెంచేందుకు రెడీ అవుతున్న సర్కార్
- ఫుల్ బాటిల్ పై కనీసం రూ. 50 పెంపు

02





## 2027లో ఏపీ కొత్త సచివాలయం

- ఐకానిక్ టవర్ల నిర్మాణానికి టెండర్లు
- రెండున్నరేళ్ళలో ఫినిష్
- దూకుడుమీదున్న చంద్రబాబు
- తెలంగాణ మోడల్ గా.. ఇక వేగంగా నిర్మాణం
- రూ.4668 కోట్లతో ఐదు టవర్లు

03

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు

### అణు క్షిపణి అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు

న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ విమర్శలు

రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య

ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు

న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



**మహా :** భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ న్యాయవ్యవస్థ పని తీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధంకర్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మిగతా 2లో

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ షాక్

### చార్జీల పెంపునకు సిద్ధం

భారీ నష్టాలలో ఉన్న మెట్రో

వివరాలు 3లో

## బీఆర్ఎస్ మద్దతుకు బీజేపీ యత్నం

- ఎంఐఎంకు మద్దతు ప్రకటించే యోచనలో కాంగ్రెస్
- అత్యధిక ఓటర్లున్న ఎంఐఎంకే గెలుపు ఛాన్స్
- ఉత్కంఠగా హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ

02

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జనరల్ వార్తలు | GENERAL NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 18-04-2025

ANN తెలుగు





# జపాన్‌లోనూ రేవంత్ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

2020 రెవెన్యూ చట్టం వల్ల ప్రజలు అధికారుల చుట్టూ తిరిగారు, 2025 భూభారతి చట్టం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అంతేగాక కొత్త చట్టం వలన ప్రజలకు పైసా ఖర్చులేకుండా పని జరుగుతుంది. ఇకపై గ్రామాలలో భూసమస్యలపై జవాబుదారీతనం లభించేలా త్వరలో గ్రామపరిపాలనాధికారుల నియామకం జరుగుతుందన్నారు. ఇంతవరకు అక్రమ దారిలో కొంతమంది అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ, రైతుల భూములను తిరిగి వెనక్కుతీసుకుంటామని, కోర్టులో లేని భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సదరు ఆస్తి వివరాలు కలిగిన మ్యాప్‌ను కూడా జతచేసేలా చర్యలు ప్రారంభమయ్యాయని, ప్రజలకు ఈ సౌకర్యం కల్పించేందుకుగాను సుమారు ఆరు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నామని మంత్రి ప్రకటించారు.

### సామాన్యులకు భరోసా

సామాన్యుల భూములకు భద్రత భరోసా కల్పించేలా భూ భారతి చట్టంలో అనేక కొత్త నిబంధనలు ప్రవేశపెట్టామని, మే 1 నుంచి పైలట్ ప్రాజెక్ట్‌లు ప్రారంభమైన 4 జిల్లాలను మినహాయించి మిగిలిన 28 జిల్లాలలో 28 మండలాలను ప్రయోగాత్మకంగా తీసుకుంటామన్నారు. తొలి 4 పైలట్ ప్రాజెక్ట్ మండలాల్లో సమస్యలను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. అదే పద్ధతిని రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ప్రజలకు మేలు చేసే భూ భారతి చట్టాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రయత్నించాయని, ధరణి వల్ల ఎన్నో భూసమస్యలు ఉన్న ప్రతిపక్షసభ్యులు ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఈ భూభారతి చూపిస్తుందన్నారు. దీనిని ప్రతిపక్షాలు పొగడకపోయినా రైతన్నలను దృష్టిలో పెట్టుకొని దుష్ప్రచారం చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షర రూపం దాల్చిన భూభారతి మరో వందేళ్ల పాటు వర్ధిల్లుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

### నేడు ఆదిలాబాద్ , ములుగు జిల్లాల్లో

శుక్రవారం ఆదిలాబాద్, ములుగు జిల్లాల్లో ప్రయోగాత్మక మండలాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ఈ సదస్సుల్లో పాల్గొంటారు. 28 జిల్లాల్లో 28 మండలాలను ప్రయోగాత్మకంగా ప్రభుత్వం ఎంపిక చేసింది.

# ప్రజల వద్దకే అధికారులు



(మొదటిపేజీ తరువాయి)

దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇండెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దశలవారీగా రూ. 5,000 కోట్ల పెట్టుబడిని ఇక్కడ పెడతారు.

**30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు**

మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్‌కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు.

# రాహుల్ గాంధీపై ఈడీ చర్యలు అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)



ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యమని ఆమె చెప్పారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చిందని, ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొందన్నారు. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారంటూ వ్యాఖ్యానించారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన, ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటున్నారని తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. నేషనల్ హెరాల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటువంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని మీనాక్షి నటరాజన్ ఉద్ఘాటించారు.




# కేంద్రానికి బిగ్ షాక్

## వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు స్టేటస్ కో

(మొదటిపేజీ తరువాయి)

దీంతో ముస్లింలకు ఊరట దక్కినట్లయింది. దేశంలోని ముస్లిం దాతృత్వ ఆస్తుల నిర్వహణను నియంత్రించే చట్టాలలో మార్పులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో గురువారం రెండోరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తదుపరి విచారణ వరకు "వక్ఫ్ నియామకాలు ఉండవని, అలాగే ప్రస్తుత స్థితిలో ఎలాంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు దీనిపై స్టేటస్ కో విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చడం వంటి చట్టంలోని కొన్ని భాగాల అమలును సుప్రీంకోర్టును మే 5 వరకూ నిలిపేస్తూ ఆదేశాలు ఇచ్చింది. అప్పటి వరకు ఈ చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను కూడా డీనోటిఫై చేయరాదని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. అప్పటివరకూ వక్ఫ్ బోర్డులకు ఎలాంటి నియామకాలు జరగవని కేంద్రం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. వక్ఫ్ చట్టంలో భారీ మార్పులు చేస్తూ కేంద్రం తెచ్చిన వివాదాస్పద సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లోనూ కేంద్రం ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కూడా లభించడంతో చట్టంగా మారింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 73 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై బుధవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సిద్ధమైంది. అయితే కేంద్రంతో పాటు ప్రతివాదులుగా ఉన్న ఆరు బీజేపీ పాలిత రాష్ట్రాల లాయర్లు వద్దని కోరారు. ఈ చట్టంలోని పలు క్లాజ్ లపై సుప్రీంకోర్టు నిన్న అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవాళ జరిగిన విచారణలో ఏకంగా స్టేటస్ కో ఇచ్చింది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

"రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణుక్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

మార్చి 1415 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ఈ సందర్భంగా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని, అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధంకర్ వ్యాఖ్యానించారు.




# బీఆర్ఎస్ మద్దతుకు బీజేపీ యత్నం

- ఎంఐఎంకు మద్దతు ప్రకటించే యోచనలో కాంగ్రెస్
- అత్యధిక ఓటర్లున్న ఎంఐఎంకే గెలుపు ఛాన్స్
- ఉత్కంఠగా హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఉత్కంఠను కలిగిస్తోంది. బలం లేకున్నా బరిలో దిగిన బీజేపీ అంతరాత్మ ప్రభోదం ప్రకారం ఓటు వేయాలని కోరుతుండగా, అత్యధిక ఓటర్లున్న ఎంఐఎం గెలుపు తమదే అన్న ధీమాతో ఉంది. పోటీకి దూరంగా ఉన్న కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతు ఎవరికి అనేది ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన చేయలేదు. బీజేపీ అభ్యర్థి ఎన్. గౌతమ్‌రావు కొందరు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లను కలిసి తనకు ఓటేయాలని కోరుతున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల మద్దతు కూడగట్టేందుకు బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. అంబర్‌పేట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాల పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో టచ్‌లో ఉన్న బీజేపీ నేతలు, వారితో రహస్యంగా సమావేశమై సంప్రదింపులు జరుపుతున్నారు. కొందరు కాంగ్రెస్ కార్పొరేటర్లనూ కలుస్తున్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికలపై అగ్రనేతల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు చెబుతున్నారు. అధికారికంగా ఏ పార్టీకి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వకపోవచ్చని సీనియర్ నేత ఒకరు పేర్కొన్నారు. కాగా.. ఇప్పటి వరకు బీఆర్ఎస్ అగ్రనేతలు ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్పొరేటర్లతో సమావేశం కాలేదు. అయితే అధికారిక నిర్ణయం లేకుంటే.. పరోక్షంగా బిజెపికి సహకరించినట్లేనని మరో నేత అభిప్రాయపడ్డారు. ఎంఐఎం అభ్యర్థికి కాంగ్రెస్ మద్దతునిచ్చే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆ పార్టీ అధికారికంగా ప్రకటన చేయలేదు. 112 మందికిగాను ఎంఐఎం 50 మంది, బీజేపీలో 24 మంది, బీఆర్ఎస్‌లో 24, కాంగ్రెస్‌లో 14 మంది ఓటర్లున్నారు. 23వ తేదీన పోలింగ్, 15న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# అవును కవిత రౌడీయే

## అందుకే ఢిల్లీకి వెళ్ళి లిక్కర్ స్కాం చేశారు

### బీఆర్ఎస్ హయాంలో విక్రయించిన భూములపై చర్చకు సిద్ధం

### టీపీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**గాంధీభవన్, మహా :** బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు కొదవ లేదని, రౌడీల పార్టీ బీఆర్ఎస్ అని టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాను తనది కాస్త రౌడీ మెంటాలిటీ అంటూ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆమె రౌడీ కాబట్టే ఢిల్లీ వెళ్ళి లిక్కర్ దందాకు దిగి ఈడీ కేసులో ఇరుక్కుందని వ్యాఖ్యానించారు. గాంధీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. హెచ్ సీయూ భూములు బీఆర్ఎస్ హయంలో ప్రభుత్వ భూముల అమ్మకాలకు సంబంధించిన అంశంపై చర్చించేందుకు సిద్ధమన్నారు. మీడియా సమక్షంలో చర్చిద్దామని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ తన సవాల్ ను స్వీకరించాలన్నారు. హెచ్ సీయూ భూముల గురించి మాట్లాడడానికి కేటీఆర్ కి సిగ్గుండాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పును వక్రీకరిస్తున్న కేటీఆర్, హరీష్ రావు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థమవుతుందా? అని ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి భూములను ప్రైవేట్ పరం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితులలో లేదన్నారు. భూములకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు విషయాన్ని కేటీఆర్, హరీష్‌రావు పక్క దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. హెచ్ సీయూ భూముల్లో పారిశ్రామిక ప్రగతి ద్వారా దాదాపు 5 వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆర్ఎస్, బీజేపీ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను చౌకగా అమ్మేశారని, గతంలో అనేక సార్లు బీఆర్ఎస్ పార్టీ కి కోర్టులు మొట్టికాయలు వేసిందో గుర్తు తెచ్చుకోవాలన్నారు. కోర్టులంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవమని, కోర్టు నిర్ణయాలకు లోబడే పని చేస్తామన్నారు. హెచ్ సీయూ భూములపై ఏఐ టెక్నాలజీతో సృష్టించిన ఫేక్ వీడియోలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రిట్వీట్ చేశారన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి సైతం భూములకు సంబంధించి అవాస్తవాలు మాట్లాడారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవిని నుంచి దిగిపొమ్మటానికి కేటీఆర్ ఎవరని, ఆ మాటలనేందుకు కనీసం సిగ్గైనా ఉండాలన్నారు. దేశ చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నందుకు రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోవాలా కేటీఆర్ చెప్పాలన్నారు.

# వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దేశమంతా దోచుకుంటున్నారు

### తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది.. అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి చెప్పాలి

### వక్ఫ్ సవరణ చట్టంపై వర్క్ షాప్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**మహా :** తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుందేది అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్, అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది తప్ప సామాన్యులకు ఉపయోగ పడడం లేదని, వక్ఫ్ ఆదాయం బినామీల ద్వారా దారుస్సలంకి వెళ్తుందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం వక్ఫ్ చట్టంపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ కు బీజేపీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, కిషన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశమంతా వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు ఆదాయంపై ఇప్పటి వరకు ఆడిట్ జరగలేదని, వక్ఫ్ బోర్డు దగ్గర ఎంత భూమి ఉందో చెప్పరని మండిపడ్డారు. డాక్యుమెంట్ లు వాళ్ళ నాయకుల ఇళ్ళల్లో ఉంటాయన్నారు. కొత్త చట్టం వల్ల రెగ్యులర్ గా ఆడిట్ జరుగుతుందని స్పష్టం చేశారు. భూముల వివరాలు మొత్తం డిజిటలైజ్ చేస్తామన్నారు. దమ్మూ, ధైర్యం ఉంటే అసదుద్దీన్ ఓవైసీ ఎంత మంది పేదలకు న్యాయం చేశారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు చెప్పాలని సవాల్ విసిరారు. వక్ఫ్ బోర్డు ద్వారా ముస్లింలలోని ఒక్క పేద కుటుంబానికి ఇంచత వరకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు. కొత్త సవరణ చట్టం ద్వారా పూర్తిగా పేద ముస్లింలకు మేలు జరుగుతుందన్నారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టంపై ముస్లింలలోని పేదలెవరూ వ్యతిరేకించడం లేదని, కేవలం వక్ఫ్ ఆస్తులను ఇంతకాలం దోచుకుంటున్న వారే ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్

## తెలంగాణలో పెరగనున్న లిక్కర్ ధరలు!

### ఇప్పటికే బీర్ల ధరలను భారీగా పెంచిన ప్రభుత్వం

### లిక్కర్ ధరలను పెంచేందుకు రెడీ అవుతున్న సర్కార్

### ఫుల్ బాటిల్ పై కనీసం రూ. 50 పెంపు



**మహా :** తెలంగాణలో మందుబాబులకు ఇది బ్యాడ్ న్యూస్. మందు ప్రియులకు షాక్ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే బీర్ల ధరలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచింది. ఇప్పుడు లిక్కర్ వంతు వచ్చింది. మందు బాటిళ్ల ధరలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు అధికార వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. చీప్ లిక్కర్ మినహా అన్ని రకాల లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం ధరలను ప్రభుత్వం పెంచబోతున్నట్టు సమాచారం. ఇదే జరిగితే ఫుల్ బాటిల్ ధర ప్రస్తుత ధరను బట్టి కనీసం రూ. 50 వరకు పెరగనుంది. ఫుల్ బాటిల్ ధర రూ. 500 కంటే ఎక్కువ ఉన్న మద్యం రేట్లన్నీ పెరుగుతాయి. కంపనీల నిర్వహణ, పెరుగుతున్న వ్యయంతో పాటు గతంలో డిస్టిలరీలతో రాష్ట్ర బ్రేవరేజెస్ కార్పొరేషన్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ధరల పెంపు జరుగనుందని అధికారులు చెబుతున్నారు.

# పుప్పాలగూడ పరిసరాల్లో.. 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

## 5 లక్షల మంది యువతకు ఉపాధి.. మొదటి దశలో ఏర్పాటు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశమైన మంత్రులు దుదిళ్ళ, పొంగులేటి

(మొదటిపేజీ తరువాయి)



వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు.

**అపుడు హైటెక్ సిటీ.. ఇపుడు నాలెడ్జ్ హబ్**

కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో ఏఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# 2027లో ఏపీ కొత్త సచివాలయం

## ఐకానిక్ టవర్ల నిర్మాణానికి టెండర్లు

### రెండున్నరేళ్ళలో ఫినిష్.. దూకుడుమీదున్న చంద్రబాబు

### తెలంగాణ మోడల్ గా.. ఇక వేగంగా నిర్మాణం

### రూ.4668 కోట్లతో ఐదు టవర్లు




**అమరావతి, మహా :** ఏపీ సర్కారు.. ఇక తగ్గేదెలే అంటూ అమరావతి నిర్మాణాల విషయంలో దూకుడుగా దూసుకుపోతోంది. తెలంగాణలో గత సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయం, ప్రగతిభవన్ వడివడిగా నిర్మించి ముద్రవేయగా, చంద్రబాబు తొలి టర్మ్ లో నమూనాలకే ఎక్కువ సమయం కేటాయించి నిర్మాణాలు చేయలేకపోయారు. ఫలితంగా తర్వాత ఐదేళ్ళ భూ సమీకరణ లక్ష్యం నీరుగార్చేలా తర్వాత ప్రభుత్వం వ్యవహరించింది. ఇపుడు ఎలాంటి విమర్శలకు, తప్పులకు తావులేకుండా ఫటాఫట్ పనులు సాగేలా చంద్రబాబు దూకుడు మీదుస్తున్నారు. 1995 సీఎం ను చూస్తారు అంటూ.. పనితీరులో ఆ మార్క్ చూపిస్తున్నారు. ఐకానిక్ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలవడంతో సీఎం పట్టుదల స్పష్టమవుతోంది. సరికొత్త సచివాలయానికి ఐదు టవర్లను గతంలో మాదిరే ఈసారీ మూడు ప్యాకేజీల కింద విభజించారు. రూ.4,688.82 కోట్ల అంచనా వ్యయంతో బిడ్లు ఆహ్వానించారు. వచ్చే నెల 1న మధ్యాహ్నం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసేందుకు గడువు నిర్దేశించారు. సాంకేతిక బిడ్లను అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరవనున్నారు. ఐకానిక్ టవర్ల నిర్మాణానికి గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.2,703 కోట్లతో టెండర్లు పిలిచారు. ఐకానిక్ టవర్ల ఆకృతులను దయాగ్రిడ్ విధానంలో ఫోస్టర్స్ సంస్థ రూపొందించింది. అన్నింటి కంటే ఎత్తుగా నిర్మించనున్న జీఏడీ టవర్ బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా 47 అంతస్తులుగా నిర్మించనున్నారు. ఇందులోనే ముఖ్యమంత్రి కార్యాలయం రానుంది. దీని టెర్రస్‌పై సీఎం ప్రయాణాల కోసం హెలిప్యాడ్ నిర్మించనున్నారు. మిగిలిన నాలుగు హెచ్ఓడీ టవర్లనూ 39 అంతస్తుల చొప్పున నిర్మిస్తారు. ఈ డిజైన్ కోసం దాదాపు 60 వేల టన్నుల స్టీల్ అవసరమవుతుంది. దీని కోసం సీఆర్‌డీఏ అధికారులు ఇటీవల రాయగడలోని ఉక్కు పరిశ్రమను సందర్శించారు. దీంతోపాటు కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని జిందాల్ కర్మాగారం, తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని ఎవర్ సెండే కంపెనీకి చెందిన వర్క్‌షాపులను పరిశీలించారు. రాయగడలో స్టీల్ కొని.. బళ్లారి, తిరుచిరాపల్లిలో ఫ్యాబ్రికేట్ చేయాల్సి ఉంది. అక్కడి నుంచి అమరావతికి తీసుకొచ్చి నిర్మాణంలో వినియోగించనున్నారు.

**ఏయే టవర్‌కు ఎంతెంత ఖర్చు..**

- హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లు
- సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లు.
- సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లు.
- మొత్తంగా 5 టవర్ల నిర్మాణానికి రూ.4,668 కోట్లను ఖర్చు చేయనున్నారు

# తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

## షాకిచ్చిన హైకోర్టు



**మహా :** తెలంగాణలో గ్రూప్ 1 రాసి క్వాలిఫై అయిన అభ్యర్థులకు హైకోర్టు షాక్ ఇచ్చింది. త్వరలోనే గ్రూప్ 1 నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన వేళ ఉన్నత న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గ్రూప్ 1 నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులకు సూచించింది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ మాత్రం కొనసాగించొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. రాష్ట్రంలో గత కొంతకాలంగా గ్రూప్ 1 పరీక్షల ఫలితాలపై తీవ్ర దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో చాలా మందికి ఒకే రకంగా మార్కులు రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు కీలక ఆరోపణలు కూడా చేశారు. గ్రూప్ 1 పరీక్షల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ ఆరోపించారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం కాస్తా హైకోర్టుకు చేరడంతో గ్రూప్ 1 నియామకాలకు బ్రేక్ పడింది.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ షాక్

## చార్జీల పెంపునకు సిద్ధం.. భారీ నష్టాలలో ఉన్న మెట్రో



**మహా :** హైదరాబాద్ మెట్రో ప్రజలకు షాక్ ఇవ్వడానికి రెడీ అవుతోంది. మెట్రో చార్జీల పెంపుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం నష్టాల బాటలో కొనసాగుతున్న మెట్రో రైలు ప్రయాణికులకు షాక్ ఇవ్వబోతోంది. రైల్వే ప్రయాణికులకు చార్జీల పెంపు చేయడానికి ఎల్ అండ్ టి సంస్థ సిద్ధమవుతున్నట్టు సమాచారం. 6,500 కోట్ల భారీ నష్టాలలో మెట్రో హైదరాబాద్ మెట్రో సేవలను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ అయిన ఎల్ అండ్ టి మెట్రో రైలు లిమిటెడ్ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. మెట్రో కారణంగా భారీ నష్టాలను చూస్తోంది. ఇప్పటివరకు సంస్థ ప్రకటించిన వివరాల ప్రకారం దాదాపు 6,500 కోట్ల భారీ నష్టాలలో మెట్రో ఉన్నట్టు సమాచారం. గతంలోనే ఛార్జీల పెంపు ప్రతిపాదన కరోనా మహమ్మారి సమయంలో ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోవడంతో మెట్రో సేవలు అందించకపోవడంతో మెట్రో ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుంది. ఆ సమయంలోనే మెట్రో ఛార్జీలను పెంచాలని మెట్రో రైలు నిర్వహణ సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అసలే ప్రజలు కరోనా కష్టాలలో ఉంటే మెట్రో రైలు చార్జీలు పెంపు చేయడం మంచిది కాదనే అభిప్రాయంతో సంస్థ అభ్యర్థనకు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో చార్జీల పెంపు నిర్ణయం వాయిదా పడింది. ఇక తాజా పరిణామాలతో ఎల్ అండ్ టి సంస్థ ఇప్పుడు చార్జీల పెంపు తప్పనిసరి అని గట్టిగా భావిస్తోంది. ఇటీవల బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తమ చార్జీలను ఏకంగా 44 శాతం పెంచింది. నష్టాల నుంచి బయటపడటం కోసం బెంగళూరు మెట్రో రైలు బాటలో ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ సంస్థ ఆలోచిస్తుంది. నష్టాల నుంచి బయటపడడానికి ఎంత మేరకు చార్జీలను పెంచాలన్న దానిపైన తీవ్రంగా ఆలోచిస్తోంది. కొత్తగా చార్జీల పెంపునకు ఫిక్సేషన్ కమిటీ వేయనక్కరలేదని, టిక్కెట్టు ధరల సవరణకు ప్రభుత్వ అనుమతి కూడా అక్కరలేదని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే చార్జీల పెంపునకు ముందుగానే మెట్రో ప్రజలకు అందిస్తున్న కొన్ని ముఖ్యమైన రాయితీలను సైలెంట్ గా తొలగిస్తున్నట్టు పేర్కొంది. 59 రూపాయల హాలిడే సేవర్ కార్డును మెట్రో రద్దు చేసింది. మెట్రో కార్డు వినియోగించే వారికి రద్దీ సమయాలలో ఇచ్చే టెన్ పర్సెంట్ డిస్కౌంట్ ను కూడా తీసేసింది. చార్జీల పెంపు ప్రకటన మెట్రో సంస్థ నుంచి ఒకటి రెండు రోజులలో వెలువడే అవకాశాలున్నాయి.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీలపై మంత్రి ఆరా

## ఇప్పటికే 8వేల పోస్టుల భర్తీ.. మరో 6,200 ఖాళీల భర్తీకి కసరత్తు

### మంత్రి దామోదర రాజసర్సింహ సమీక్షలో అధికారులు




**హైదరాబాద్, మహా:** ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. గతేడాది 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని, మరో 6200లకు పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఇందులో డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులు ఉన్నాయని వివరించారు. ఈ పోస్టులన్నింటికీ రాత పరీక్షలు పూర్తి కాగా, వెంటనే ఫలితాలు విడుదల చేసి, నెల రోజుల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందికి సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

**ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు**

సరియైన కారణం లేకుండా సిజేరియన్ డెలివరీలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సి సెక్షన్ ఆడిట్‌ను మరింత పక్కడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో నార్మల్ డెలివరీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలను, సి సెక్షన్ వల్ల జరిగే నష్టాలను యాంటి నాటల్ చెకప్స్ సమయం నుంచే గర్భిణులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో వసతులను మరింత మెరుగుపర్చాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో డెలివరీ చేయించుకునేలా గర్భిణులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎండలు, అధిక ఉష్ణోగ్రతల వల్ల హాస్పిటల్స్‌లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# సోని ప్రధాన కార్యాలయానికి సీఎం రేవంత్

- అత్యాధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలన్న విజన్ తనకుందన్న సీఎం రేవంత్
- యానిమేషన్, గేమింగ్ రంగాల్లో తెలంగాణ అనుకూలతలపై చర్చలు

**మహా:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్‌టుఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# ప్రభుత్వాన్ని కూల్చాలన్న ఆలోచన లేదు

## ప్రజలే గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

### ప్రజలు వాస్తవాలేమిటో గ్రహించాలి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మహా :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారన్నారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారంటూ రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరు, ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలన్నారు. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారని, రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలని సవాల్ విసిరారు. మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలవుతున్నారన్నారు. ఐఎఎస్, అటవీ అధికారుల వంతు అయింది, ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలన్నారు. రేవంత్‌రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టిందని పేర్కొన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తామని, నెలాఖరులో బీఆర్ఎస్ భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తామన్నారు. ఆధారాలతో సహా వాటికి అందజేస్తామని, అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎండగడతామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని కేటీఆర్ మండిపడ్డారు. ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలన్నారు. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డి బయటకు రావాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా, అంతేకానీ అధికారులను బలి చేయలేదని, ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత తీసుకుంటా అని కేటీఆర్ తెలిపారు.

# వక్ఫ్ బిల్లు బ్రేక్ కు నేనూ ఓ కారణం

- బిల్లు ఆపాలని సుప్రీంకోర్టును నేను ఆశ్రయించా..
- నా తరుపున కపిల్ సిబాల్ వాదించారు
- వక్ఫ్ బోర్డ్ పై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్, మహా:** వక్ఫ్ బోర్డ్ పై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కేంద్రం సవరణ చేసిన వక్ఫ్ బోర్డ్ బిల్లును తాము సుప్రీంకోర్టు లో ఛాలెంజ్ చేసామని, రాజ్యంగం మీద ముస్లిం లకు నమ్మకం ఉందన్నారు. వక్ఫ్ బిల్లు పై తాను సుప్రీంకోర్టు లో పిర్యాదుదారుడినని, తన తరుపున కపిల్ సిబాల్ వాదించారన్నారు. కబ్జా చేసిన భూముల అన్నింటికీ ఒకటే చట్టం చేయాలని, కేవలం ఒక మతానికి మాత్రమే చట్టం చేస్తే ఎలాగంటూ షబ్బీర్ అలీ ప్రశ్నించారు. వక్ఫ్ భూములు గవర్నమెంట్ ఇచ్చిన భూములు కావని, దాతలు ఇచ్చిన భూములు పేద ముస్లిం లకు చెందాలని ఇచ్చారన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు కూడా ఇవ్వాలని ఉందని, తెలంగాణ లో, ఏపీలో మహిళలు కూడా ఉన్నారన్నారు.

# అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు: యాంకర్ శ్యామల

## టీటీడీ కేంద్ర బిందువుగా రాజకీయ దుమారం

### కూటమి నేతల రాజకీయాల పట్ల నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడంలేదన్న శ్యామల

### ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ ఫైర్




**మహా :** టీటీడీ కేంద్ర బిందువుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల స్పందించారు. నాటి నుంచి నేటి దాకా కూటమి నాయకులు ఆ ఏడుకొండల వాడి చుట్టూ రాజకీయాలు చేయడం చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి అంటూ కల్తీ ఆరోపణలు చేసిన కల్తీ నాయకులూ మరి ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ మండిపడ్డారు. తిరుపతి వెంకన్న సన్నిధిపై డ్రోన్ తిరగడం మీ అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం కాదా? తిరుపతి టిక్కెట్ కౌంటర్ లో తొక్కిసలాట జరిగి భక్తుల ప్రాణాలు పోవడం మీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం కాదా? నేడు తిరుపతి గోశాలలో వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం మీ నీచపు రాజకీయాలకు నిదర్శనం కాదా? నిషేధం ఉన్నప్పటికీ వెంకన్న సన్నిధిపై విమానాలు ఎగరడం మీ చేతగానితనానికి నిదర్శనం కాదా...? కొందరు భక్తులు ఆలయం ప్రధాన ద్వారం వరకు చెప్పులు వేసుకొని వస్తున్నారు అంటే అది మీ సోయి లేని ఏలుబడికి సాక్ష్యం కాదా? అని శ్యామల ప్రశ్నాస్త్రాలు సంధించారు. "అయ్యా బాబు గారూ... ఇది మీ సర్కార్ లో వెంకన్న సన్నిధిలో జరిగిన జరుగుతున్న అపరాధాల చిట్టా! 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు 191 గోవులు చనిపోతే, అబ్బే అదేం లేదు అని చెప్పిన మీ చైర్మన్ పై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పగలరా? నెయ్యి నెయ్యి అంటూ గోతులు తవ్వాలని చూసిన మిమ్మల్ని ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు చెరపకురా చెడేవు అంటే బహుశా ఇదే కాబోలు బాబు గారూ" అంటూ శ్యామల ధ్వజమెత్తారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన పోస్టుకు సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, ఐటీడీపీలను ట్యాగ్ చేశారు.

# పూజా దూకుడు

**రెట్రో కోసం హీరో కంటే ముందడుగు.. వరుస ఇంటర్వ్యూలతో ధనాధన్**
**సెలబ్రిటీల ఫాలోయింగ్ పై షాకింగ్ కామెంట్స్**




**మహా:** ఒకప్పుడు తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఒక వెలుగు వెలిగింది పూజా హెగ్డే. కానీ గత కొన్నేళ్లలో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. తన తమిళ సినిమా రెట్రో ప్రమోషన్ల కోసం హైదరాబాద్‌లో అడుగుపెట్టిన పూజా.. తెలుగు మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఒక ఇంటర్వ్యూలో ఫిలిం సెలబ్రెటీల సోషల్ మీడియా ఫాలోయింగ్ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఫాలోవర్ల సంఖ్య చూసుకుని విర్రవీగితే లాభం లేదని ఆమె స్పష్టం చేసింది. తనకు ఇన్‌స్టాలో 2627 మిలియన్ ఫాలోవర్ల దాకా ఉన్నారని.. అంటే తన కోసం 2627 మిలియన్ టికెట్లు తెగుతాయని అర్థం కాదని ఆమె వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా, వాస్తవ ప్రపంచం వేరు అని.. ఇక్కడ ఫాలోయింగ్ చూసుకుని పొంగిపోవాల్సిన అవసరం లేదని పూజా చెప్పింది. సూర్య రెట్రో సినిమాలో బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాతో పూజా తిరిగి సౌత్ లో ఫాంలోకి రావాలని చూస్తోంది, కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కార్తీక్ సుబ్బరాజ్ కాంబినేషన్ లో రెట్రో వస్తుంది. ఈ సినిమాను సూర్య తన సొంత బ్యానర్ లో నిర్మిస్తున్నాడు. ఈమధ్య సూర్య సోషల్ మెసేజ్ తో కూడిన సినిమాలు చేస్తూ వచ్చారు. అందుకే తనలోని మాస్ ని మిస్ అవుతున్న ఫ్యాన్స్ కోసం సూర్య రెట్రో చేస్తున్నాడు. కార్తీక్ సుబ్బరాజ్ కూడా ఈ సినిమాతో పెద్ద్ ప్లానింగ్ తో వస్తున్నాడు. కార్తీక్ సినిమాలకు తమిళ్ లో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకే రెట్రో మీద సూర్య ఫ్యాన్స్ తో పాటు ప్రతి సినీ లవర్ కొన్ని అంచనాలు పెట్టుకున్నాడు. సూర్య రెట్రో గురించి పూజా హెగ్డే వరుస ఇంటర్వ్యూస్ ఇస్తుంది. తెలుగులో రాధే శ్యామ్ తర్వాత అమ్మడు మళ్లీ ఛాన్స్ అందుకోలేదు. ఐతే తెలుగులో సినిమాలు చేయకపోయినా సరే ఆమెకు ఉన్న ఫాలోయింగ్ తెలుసు కాబట్టే రెట్రోకి ఆమెతో ప్రమోషన్స్ మొదలు పెట్టారు సూర్య అండ్ టీం. ఐతే సూర్య రెట్రో సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో పూజా హెగ్డే తెలుగు ఛాన్స్ ల గురించి కూడా ప్రస్తావించింది. తెలుగులో నటించాలనే కోరిక ఉన్నా ఇక్కడ నుంచి సరైన ఛాన్స్ లు రావట్లేదని అన్నది అమ్మడు. సూర్య రెట్రో సినిమాను తెలుగులో సితార ఎంటర్టైన్మెంట్స్ రిలీజ్ చేస్తున్నారు. అందుకే తెలుగు ప్రమోషన్స్ ని కూడా భారీ రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. తెలుగులో పూజా రెట్రో ఇంటర్వ్యూస్ ఇవ్వడం వెనక ప్లానింగ్ కూడా సితార వాళ్లదే అని టాక్. ఏది ఏమైనా సూర్య రెట్రోతో వింటేజ్ లుక్స్ తో అదరగొడతాడని అంటున్నారు.

# మెట్రోకు రూ.11,693 కోట్లు మద్దతివ్వండి

## మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించండి

### జైకాను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

### హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో తరహాలో అభివృద్ధి చేసే ప్రణాళిక

### ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్

**మహా:** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

మహా
పత్రిక
సోమవారం, హైదరాబాద్
14-04-2025
ANN తెలుగు

NEW CITY

# కొత్త సిటీ

NEW CITY

**సీటీ కొడుతున్న నవ నగరాలు**

## తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్నాటక.. స్టేటేదైనా ఒకే బాట

## కలల నగరాలు నిర్మిస్తున్న అధినేతలు

## తెలంగాణలో ఫ్యూచర్ సిటీ.. తమిళనాడులో గ్లోబల్ సిటీ.. ఏపీలో అమరావతి.. కర్నాటకలో క్విన్ సిటీ



“ కలలుకనండి.. అద్భుతాలు ఆవిష్కరించండి అని డాక్టర్ అబ్దుల్ కలామ్ అన్నారు. కలలు కనడమే కాదు.. అద్భుత నగరాలు నిర్మిస్తామని నేటి అధినేతలు చాటిచెబుతున్నారు. నవ నగరాల నిర్మాణంలో దూసుకుపోతున్నారు. చరిత్రలో తమ ముద్ర శాశ్వతంగా ఉండేందుకు.. తపన పడుతున్నారు. కాలంతో పరుగెడుతూ కలల నగరాలకు సరికొత్త రూపమిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కొత్త సిటీలు నిర్మించడం అనేది కొత్త టాస్క్ గా మారిపోయింది. రాజధాని లేని రాష్ట్రానికి చంద్రబాబునాయుడు అమరావతి నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. జగన్ వచ్చాక.. అది అటకెక్కినా ఇప్పుడు చంద్రబాబు మళ్లీ పట్టాలెక్కిస్తున్నారు. అమవరావతి నగరాన్ని చంద్రబాబు నిర్మిస్తుండగా, తెలంగాణలో ఫ్యూచర్ సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇంకా తమిళనాడు లో గ్లోబల్ సిటీ, కర్నాటకలో క్వీన్ సిటీ, గుజరాత్ లో గిఫ్ట్ సిటీ ఇలా నవ నగరాలు.. భారతదేశంలో సరికొత్త చరిత్రను లిఖించబోతున్నాయి.

- మహా, ప్రత్యేకం

### తమిళనాడులో గ్లోబల్ సిటీ..

తమిళనాడు ప్రభుత్వం గ్లోబల్ సిటీని ప్రతిపాదించింది. చెన్నైకు సమీపంలో రెండు వేల ఎకరాల్లో మొదటి దశలో దీన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ఓ అత్యాధునిక నగరంగా .. దీన్ని నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చెన్నైనే అతిపెద్ద నగరం ఇప్పుడు .. మరో నగరం ఎందుకన్న డౌట్ వస్తుంది. కానీ ఇప్పుడు ఇదో కొత్త పాలసీ గా మారింది. అత్యాధునిక అవసరాలు, పెట్టుబడిదారుల ఆకర్షణలో ఇదో కొత్త ప్రయోగంగా మారింది. హైదరాబాద్ లో విజయవంతమైన సైబరాబాద్, బెంగుళూరులో విజయవంతమైన ఎలక్ట్రానిక్స్ సిటీ వీటికి రోల్ మోడల్.

### తెలంగాణలో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం ఇప్పటికే ప్లాన్లు రెడీ చేసుకున్నారు. ముప్పై వేల ఎకరాల్లో నిర్మిస్తామని భారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు టెండర్లు పిలుస్తున్నారు. కొన్ని భూకేటాయింపులు చేసి నిర్మాణాలు కూడా ప్రారంభిస్తున్నారు. ఏఐ సిటీ, యంగ్ ఇండియా యూనివర్శిటీ వంటివి ఇప్పటికే ఆయన ప్రారంభించారు.

### కర్ణాటకలో క్విన్ సిటీ...

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొద్ది రోజుల కిందట క్విన్ పేరుతో కొత్త సిటీని బెంగళూరుకు కాస్త దూరంగా... నిర్మిస్తున్నారు. అటు ఎయిర్ పోర్టు.. ఇటు బెంగళూరుకు సమదూరంలో... దొడ్డబల్లాపూర్ వద్ద ఈ సిటీకీ శంకుస్థాపన చేశారు. నాలెడ్జ్, హెల్త్, ఇన్నోవేషన్, రీసెర్చ్ కు కేంద్రంగా ఉండేలా ఈ సిటీ నిర్మిస్తామని అంటున్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ మొదలైంది.

### దేశంలో జోరుగా కొత్త సిటీల నిర్మాణం

దేశంలో ప్రత్యేక నగరాలను నిర్మించాలని ఆరాటపడే ప్రభుత్వాల సంఖ్య పెరిగిపోతోంది. రాజధాని లేని రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అమరావతి అనే ఓ భారీ కల కని దాన్ని నిజం చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించిన తర్వాత అనేక రాష్ట్రాలు.. తమ రాష్ట్రంలోనూ ఓ మంచి సిటీ ఉండాలని ప్లాన్ చేసుకుంటున్నాయి. గుజరాత్ లో గిఫ్ట్ సిటీ నిర్మాణం జరుగుతోంది. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలు కొత్త సిటీల గురించి ఆలోచిస్తున్నాయి. కొత్త సిటీలతో పెట్టుబడిదారుల ఆకర్షణ, భూ క్రయవిక్రయాల వేగం పెరగడంతో పాటు భవిష్యత్ పై ఇక్కడి ప్రజలకు ఆశలు కల్పించచడానికి దోహదపడుతోంది.



## మహిళా హక్కుల సాధనకు
# పోరాటాలను ఉధృతం చేస్తాం

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**




**కరీంనగర్, మహా:** మహిళా హక్కుల పరిరక్షణ సాధనే లక్ష్యంగా, అంబేద్కర్, పూలే ఆశయాల సాధన దిశగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర సాగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర ఈరోజు హనుమకొండ, హుజురాబాద్ మీదుగా కరీంనగర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ చౌకు వద్ద ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి స్త్రీల సమాన హక్కుల గురించి పొందుపరిచిన మహోన్నతమైన వ్యక్తి అని శ్రీ విద్యావంతురాలు అయితే కుటుంబమంతా విజ్ఞానులుగా మారుతారని శీల చదువు కోసం పాఠశాలలను స్థాపించి చదువు నేర్పిన గొప్ప మూర్తి జ్యోతిబాపూలే అని వీరి ఆశయాల సాధన కోసం మహిళా హక్కుల పరిరక్షణ సాధన కోసం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో సగభాగం ఉన్న మహిళలకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయని అన్నారు. పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఇంట్లో వరకట్న వేధింపులు బయట హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయని కఠినంగా శిక్షించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని అన్నారు. మహిళలపై ఆగాయిత్యాలు జరిగినప్పుడే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారని మహిళలపై ఆగాయిత్యాలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ పోర్టుల ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించాలని బాధ్యులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలికలు మహిళలపై జరుగుతున్న హింసను లైంగిక వేధింపులను అరికట్టి మహిళలకు భద్రత కల్పించాలని అన్నారు. ఓటిపి రేపు సిరీస్ ల వల్ల పిల్లలపై ప్రభావం పడుతుందని పోర్న్ వెబ్సైట్లను మూసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు కే.ఎన్ ఆశలత, నల్లిగంటి రత్నమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, ఉపాధ్యక్షురాలు ధ్యావా అన్నపూర్ణ,పాండ్రాళ్ల దేవేంద్ర, నగర కార్యదర్శి చేనిరోజా, సహాయ కార్యదర్శి మంచినీళ్ల లావణ్య, జిల్లా కమిటీ, సభ్యులు ఉప్పునూటి లక్ష్మి,మేదర నాగమణి, టి. భవాని, ఎం. రామ, గొలుసుల రజిని, పోతర్ల మానస, తారపాకల మున్న, అంజలి, తదితరులు పాల్గొన్నారు.



### పోషణ పక్షము ప్రీస్కూల్ మేళ
### మల్కాపూర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభం

**కరీంనగర్, మహా:** మల్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించడం జరిగింది శ్యామ్ పిల్లలకి ఆకలి పరీక్షలు చేయించడం జరిగింది. అలాగే శ్యామ్ మాన్ పిల్లలకి ఆరోగ్య పరీక్షలు చేయించడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రములకు పిల్లల్ని పంపించాలని ఆటపాటల ద్వారా విద్య అంగన్వాడీ కేంద్రంలో అందిస్తారని పిల్లలు గర్భవతులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఆకుకూరలు పప్పులు, కూరగాయలు కిచిడి వండి పెట్టాలని పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని అన్ని నేర్పించాలని సూచించాము అంగన్వాడి కేంద్రాన్ని తల్లులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ అరుణ ఏఎన్ఎం అరుణసరస్వతి వివోఏలు సరిత అనుష జ్యోతి అంగన్వాడీ టీచర్స్ హేమలత లావణ్య సుష్మ ఆయాలు తల్లులు హాజరైనారు

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం






- అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం
- భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, మహా:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అఖండ హరినామ సంకీర్తన లో
### కాటారం భజన మండలి



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి కాటారం శ్రీ వెంకటేశ్వర ధార్మిక కోలాట భజన మండలి తిరుమలలో రెండు రోజుల అఖండ హరినామ సంకీర్తనల భజన మండలి కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం,గురువారం రెండు రోజులు శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీరాముడు, శ్రీఆంజనేయుడు, శ్రీకృష్ణుడు, అమ్మవార్ల పేర్ల మీద గల సంకీర్తనలను కీర్తిస్తూ పాటలు పాడారు. రెండు రోజులు భజనలు చేసిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. 15 మంది సభ్యులు ఈ భజన మండలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం శ్రీ వెంకటేశ్వర ధార్మిక కోలాట భజన మండలి అధ్యక్షురాలు అనంతుల వసంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ చౌదరి, ఉపాధ్యక్షురాలు మద్ది నీరజ, భజన మండలి సభ్యులు అనంతుల అరుణాదేవి, మద్ది శ్రీదేవి, పవిత్రం నిర్మల,పడకంటి అంజలి, బీరెల్లి పావని ,చందా శోభ రాణి, పద్మ అయ్యగారమ్మ, బోయినపల్లి సరిత, బండి స్వరూప, తబలా వాయిద్యకారుడు బీరెల్లి అంజయ్య, ఎం ఎల్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకునికి కంది శ్రీనివాస రెడ్డి పరామర్శ



**ఆదిలాబాద్, మహా :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావు ను ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం మాలేబోరిగాం గ్రామంలోని ఆయన నివాసాన్ని సందర్శించి ధైర్యం చెప్పారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సంద నర్సింగ్,ఆవుల వెంకన్న, గంద్రత్ రాజన్న,భూమన్న,దర్శనాల లక్ష్మణ్,షేక్ ఇమ్రాన్,మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్ నాయకులు దొగ్గలి రాజేశ్వర్, బూర్ల శంకరయ్య,ఎం.ఏ షకీల్,దాసరి ఆశన్న,బొమ్మకంటి రమేష్,కొండూరి రవి,నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా:** పేదలను ఆదుకునేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తుందని అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయాలు చేస్తూ అండగా నిలుస్తుందన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ కాలనీలో నివాసముండే దుర్గే చంద్రకాంత్ కు మంజూరైన 52వేల 500రూపాయల సీయం ఆర్ఎఫ్ చెక్కును అతని నివాసానికి వెళ్లి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పాటు పడే ప్రభుత్వమని అనేక మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ చక్కటి ప్రజా పాలన అందిస్తుందన్నారు. అటు తమను ఆదుకుంటున్న ప్రభుత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలియ చేస్తున్నారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ , మాజీ కౌన్సిలర్ బండారి సతీష్,శ్రవణ్ నాయక్, దాసరి ఆశన్న,కొండూరి రవి తదితరులు పాల్గొన్నారు

# రేపు జిల్లాకు మంత్రులు

- భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరు
- ఏర్పాట్లను పరిశీలించిన అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ మహా :** భూ భారతి చట్టం అవగాహన సదస్సులో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లాకు వస్తున్నట్టు అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. భోరజ్ మండలం పూసాయిలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొత్త రెవెన్యూ చట్టాలపై అవగాహనా సదస్సు నిరర్వహించనున్నారని తెలిపారు. గురువారం ఆయన పూసాయిలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఏర్పాట్లను పరిశీంచారు. కాంగ్రెస్ శ్రేణులు ,అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.పూసాయి గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు తెలియ చేయాలని కోరారు.అలాగే ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పూసాయి ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని కూడా సందర్శించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సంద నర్సింగ్,ఆవుల వెంకన్న, గంద్రత్ రాజన్న,భూమన్న,దర్శనాల లక్ష్మణ్,షేక్ ఇమ్రాన్,మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్ నాయకులు దొగ్గలి రాజేశ్వర్, బూర్ల శంకరయ్య,ఎం.ఏ షకీల్,దాసరి ఆశన్న,బొమ్మకంటి రమేష్,కొండూరి రవి,నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

### మాజీ మంత్రిని కలిసిన
### కొంపల్లి జగదీష్



**రంగారెడ్డి జిల్లా మహా:** బీఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త ఆదర్శంగా నిలువాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును నానక్ రామ్ గూడలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేయాలన్నారు. మైలర్ దేవ్ పల్లి వంటి కీలక డివిజన్లలో పార్టీ కార్యకలాపాలు మరింత బలంగా కొనసాగించాలని సూచించారు. ఇప్పటి పరిస్థితుల్లో పార్టీ మళ్లీ బలపడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా ముందడుగు వేయాలని కొంపల్లి జగదీష్ తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు నుంచి మార్గదర్శనం పొందడం గర్వంగా భావిస్తున్నానని వివరించారు. ఆయన సూచనలు తమకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.

### అసత్యాలు ప్రసారాలపై
## చట్టపరమైన చర్యలు


**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా, మహా:** రాజేంద్రనగర్ సమీపంలోని టోల్ సిబ్బందిపై రెచ్చిపోయిన రంగారెడ్డి కలెక్టర్ అని RTV లో ప్రసారమైన విషయంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సమీపంలోని రాజేంద్రనగర్ ఎగ్జిట్ 17 వద్ద టోల్ సిబ్బంది పై జరిగిన దాడికి తనకు ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టంపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఇకముందు పునరావృత్తం కాకుండ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.





## లాండసాంగ్వి పంప్ హౌజ్ ను పరిశీలించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ పట్టణానికి తాగునీరు అందించే కల్పతరువు లాండసాంగ్వి పంప్ హౌజ్ అని అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , మాజీ కౌన్సిలర్లతో కలిసి పంప్ హౌన్ సందర్శించారు. గతంలో 1987 లో కాంగ్రెస్ పార్టీ హయాంలో దీని నిర్మాణం జరిగి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చిందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్వహణా లోపంతో ప్రస్తుతం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. వెంటనే పంప్ హౌజ్ ను పునర్నిర్మించి భూగర్భజలాల లోతు పెంచి ఆదిలాబాద్ ప్రజల తాగునీటి సమస్యలను తీర్చాలని కోరారు. తమ పార్టీ కౌన్సిలర్లు నాయకులు ఇదే విషయమై నిధులు విడుదల కోసం జిల్లా కలెక్టర్ ను కలిసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండవని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు ,లోక ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సంద నర్సింగ్,ఆవుల వెంకన్న, గంద్రత్ రాజన్న,భూమన్న, దర్శనాల లక్ష్మణ్,షేక్ ఇమ్రాన్,మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్ నాయకులు దొగ్గలి రాజేశ్వర్, బూర్ల శంకరయ్య,ఎం.ఏ షకీల్,దాసరి ఆశన్న,బొమ్మకంటి రమేష్,కొండూరి రవి,నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ తరగతి గదులు ప్రారంభం



**కరీంనగర్, మహా:** కాశ్మీర్ గడ్డ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

### వరంగల్ రజతోత్సవ సభ
### విజయవంతం చేయడం కొరకై

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రం మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్, సహకారంతో టిఆర్ఎస్వి టిఆర్ఎస్వై విభాగల ఆధ్వర్యంలో 3 వ రోజు పాదయాత్ర లో భాగంగా భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాత్రి బస చేసి వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యడంకోసం 3 వ రోజు పాదయాత్ర మొదలు పెట్టె ముందు తెలంగాణ తల్లీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ టిఆర్ఎస్వి స్టేట్ మాజీ సెక్రటరీ చిప్పలపల్లి మహేంద్రనాథ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, యువజన విభాగం జిల్లా నాయకులు, కూరెళ్ల పరమేష్, చిప్పలపల్లి నరేందర్, అడ్డగూడూర్ మోత్కూర్ మండల యువజన విభాగం మండల అధ్యక్షులు, లింగాల అశోక్ గౌడ్, గానగని రాజేష్, మందుల కిరణ్, జిట్ట సాయికుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, అన్నందాసు విద్యాసాగర్, చుక్క వెంకన్న, కొమ్ము సైదులు, చుక్క అశోక్, కూరెళ్ళ రమేష్, కొంపల్లి మల్లేష్, ఎర్రవల్లి పరశురాము, లింగాల మధు, దాసరి ఏలెందర్, గజ్జెల్లి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

### సాముల రాంరెడ్డి హైకోర్టు లాయర్ ను
### సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హుజూర్ నగర్,మహా:** హుజూర్ నగర్ కు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరీ చేయించుటలో తనవంతు బాధ్యత వహించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు పొంది గురువారం గౌరవ హైకోర్టు న్యాయమూర్తుల చేత వర్చువల్ గా ప్రారంభించుటలో విశేషంగా కృషి చేసిన హుజూర్ నగర్ బారసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డినీ పట్టణ కాంగ్రెస్ తరపున నాయకులు శాలువా, పూలమాలలతో చిరు సన్మానం చేశారు.

# భూభారతి చట్టం ఓ చారిత్రాత్మకం

**భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన చట్టం**




**వరంగల్, మహా:** నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై గీసుగొండ, సంగెం లలో జరిగిన అవగాహన సదస్సులలో ముఖ్య అతిథులుగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మకమైన దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడం తోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుండి అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ & మ్యూటేషన్ కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక

**కరీంనగర్, మహా:** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగా



హన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఇద్దరు మంత్రుల పర్యటన

- రెవెన్యూ మంత్రి పొంగులేటి, పంచాయత్ రాజ్ శాఖా మంత్రి సీతక్క రాక.. భూ భారతి చట్టం అవగాహన సదస్సు కు హాజరు





**ఆదిలాబాద్, మహా:** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ ,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క నేడు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ప్రత్యేక హెలిక్యాప్టర్ ద్వారా జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంకు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా భోరజ్ మండలం పూసాయి గ్రామానికి బయలుదేరి మధ్యాహ్నం 2 నుండి 3.30వరకు జరిగే భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొంటారు. అనంతరం ఆదిలాబాద్ పట్టణానికి చేరుకుని పెన్ గంగా అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకుని సాయంత్రం 4 గంటలకు మావల మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ గృహాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 430 కు ప్రియదర్శిని స్టేడియం నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెలిక్యాప్టర్ లో హైదరాబాద్ బయలుదేరి వెళతారు. మంత్రి సీతక్క మాత్రం రాత్రి ఇక్కడే బస చేసయున్నారు. సాయంత్రం 445 మావలలో చిల్డ్రన్స్ హెమ్ కు శంఖుస్థాపన, సాయంత్రం 5 గంటలకు దస్నాపూర్ లో ఓల్డేజ్ హోమ్ ప్రారంభం, అనంతరం తాంసి మండల కేంద్రానికి పయనం, 540 కు తహసీల్ కార్యాలయంలో జొన్న సేకరణ ప్రారంభం, 555 గంటలకు తాంసీలో సబ్ సెంటర్ ప్రారంభం, అనంతరం తలమడుగు మండ ల కేంద్రానికి పయనం. 635కు తలమడుగు లో పీహెచ్ సీ సెంటర్ ప్రారంభోత్సవం, అనంతరం 655కు ఆదిలాబాద్ పెన్ గంగా గెస్ట్ హౌజ్ కు పయనం కానున్నారు. ఆ రాత్రి అక్కడే భోంచేసి బస చేయనున్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**ములుగు, మహా :** భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫైలెట్ ప్రాజెక్టు కింద ములుగు జిల్లాలోఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు ఏర్పాట్లను గురువారం కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు ముఖ్యఅతిథిలుగా హాజరవుతున్న నేపధ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువస్తుండగా మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## దేశ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న మోడీ




- ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత

**బాలాపూర్, మహా:** ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకురాలు చిగురింత పారిజాత ఆందోళనల చేపట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడి తన చార్ట్ షిట్ లో పేర్లు నమోదు చేయడానికి నిరసిస్తూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈడీ కార్యాలయం ముందు బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ... దేశంలోని ప్రముఖ దర్యాప్తు వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై పారిజాత మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని, తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులపై పెట్టిన తప్పుడు కేసుల పై న్యాయ పోరాటం చేస్తామని, కేంద్రంలోని బీజెపి ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నీచమైన దుశ్చర్యలను మానుకోవాలని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## సి ఎస్ ఐ చర్చి పాస్టర్ ఇల్లు పైకప్ప నిర్మాణంలో పాల్గొన్న రెవరెండ్ జీవి కాంతారావు



**హుజూర్ నగర్, మహా:** మఠంపల్లి మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఇంటి నిర్మాణ పైకప్పు నిర్మాణ కార్యక్రమానికి రెవరెండ్ జీవి కాంతారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి మాట్లాడుతూ దైవ సేవకుని ఇంటి నిర్మాణంలో సహకరిస్తున్న గ్రామ పెద్దలు ఆదూరి కిషోర్ రెడ్డిని అభినందించి వారు మాట్లాడుతూ ఆ దేవాది దేవుని ఆశీస్సులు మీపై మీ కుటుంబం పై ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఇంటి నిర్మాణం దేవుని కృపతో త్వరతగతిన పూర్తి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రూప్ చైర్మన్ ఎస్ డేవిడ్ రాజు ఫాస్ట్ రేట్ చైర్మన్ డిక్కెన్ జి రత్నరాజు స్థానిక గురువులు జాన్ పుల్లారావు గ్రామ పెద్దలు గాదె లూర్థమ్మ రెడ్డి జయ భారత రెడ్డి, సంఘ సభ్యులు దగ్గుబాటి రత్నం, మామిడి యాకోబు, పోతబత్తిన ప్రసాదు, సంఘస్తులు మామిడి నీలమ్మ, శాంత, వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యం

- ప్రతి గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుంది
- అదనపు ఎస్పి నాగేశ్వరరావు

**హుజూర్ నగర్, మహా:** మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీస్ సేవలు చేరువ చేసేందుకు పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణులను సన్మార్గంలో నడిపించడం కోసం ప్రతీ బుధవారం పోలీస్ ప్రజా భరోసా పేరిట అవగాహన కల్పించాలని నిర్ణయించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగగిరి గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పి నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసాను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశమన్నారు. నేరాల్లో చిక్కుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రతీ గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుందని పౌరులందరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ బుధవారం ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని డీఎస్పీ, సీఐ, ఎస్ఐ ఈ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై ముత్తయ్య, మట్టంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

**హుజూర్ నగర్, మహా:** హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తి సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సృజనతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డి. శ్యామ్ కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్, ఎస్పీ నరసింహ, కోదాడ, సూర్యాపేట డిఎస్పి లు సిఐలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## మూడేండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడు

### బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

**వరంగల్, మహా:** తేదీ:16.04.2025 రాత్రి సుమారు 9:30 గంటలకు వరంగల్ గిర్మాజిపేటలోని ఓ కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన మూడు సంవత్సరాల వయసు కలిగిన బాలిక, తల్లి తండ్రులు ఇంటి వద్ద లేని సమయంలో తన నానమ్మ వద్ద అన్నం తిని ఇంటి ఆవరణలో ఐదు సంవత్సరాల వయసు కలిగిన అన్నతో ఆడుకుంటూ ఉండగా వారు కిరాయికి ఉంటున్న అదే ఇంటి పై అంతస్తులో కిరాయి ఉంటున్న పెయింటింగ్ వర్క్ చేసే ఉత్తరప్రదేశ్ కు చెందిన, లల్లు రంజాన్, 33 సంవత్సరాల వయస్సు కలిగిన కామాంధుడు అదును చూసి, అట్టి చిన్నపిల్లలు ఇద్దరినీ బిస్కెట్ కొనిస్తానని చెప్పి తీసుకొని వెళ్లి వారికి బిస్కెట్స్ కొనిచ్చిన 15 నిమిషాల వ్యవధిలో తిరిగి ఇంటికి తీసుకువచ్చి తను ఉంటున్న పై అంతస్థులోకి తీసుకొని వెళ్లి ఆ మూడు సంవత్సరాల వయసు కలిగిన బాలిక తో అసభ్యంగా ప్రవర్తించగా, ఆ విషయం సదరు బాలిక ఆమె నానమ్మతో తెలుపగా, ఆ విషయం తెలిసిన సదరు బాలిక కుటుంబ సభ్యులు సదరు ఉత్తరప్రదేశ్ కు చెందిన వ్యక్తిని నిలదీసే ప్రయత్నం చేయగా అతడు పారిపోవడంతో బాలిక తెలిపిన విషయాలతో ఇంతెజార్గంజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే, కలెక్టర్



**వరంగల్, మహా:** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని ఏనుమాముల మార్కెట్ లో గురువారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ రంగంలో మహిళలకు పెద్దపీట వేసిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పాలడుగు గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు, పాల్గొని, గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమాన పరుస్తూ పరిపాలన చేస్తుంది, ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని, రాజ్యాంగం లోని ఆర్టికల్స్ వివరిస్తూ, గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నది జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం అని అనడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, ఆకవరం లక్ష్మణ చారి, మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్య, సుదగాని పాండు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సీనియర్ నాయకులు బద్ధం యాదిరెడ్డి, ముక్కముల గంగుమల్లు, బద్ధం సత్తిరెడ్డి, వల్లపు సైదులు, ముప్పిడి నరసింహ, కొంపెల్లి గోరయ్య, ముక్కర్ల మహేష్, మర్రిపెల్లి ఉప్పేష్ తదితరులు, పాల్గొన్నారు.



## గంజాయితో పోలీసులకు పట్టుబడిన వ్యక్తులు



**పరకాల, మహా:** పరకాల పట్టణంలో గంజాయి విక్రయిస్తూన్న ముగ్గురు వ్యక్తులను పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు 3లక్షల5వేల 900రూపాయల విలువ గల 6కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరకాల, ఒడిషా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన నిందితులు ఒడిషా గంజాయి తక్కువ ధరకు కొని పరకాల పట్టణంలో అధిక ధరకు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.

## దళిత వాడలో సన్న బియ్యంతో సంపత్తి భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హుజూర్ నగర్, మహా:** మఠంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ మాదిగ వాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల సారథ్యంలో మాదిగ వాడకు చెందిన సన్న బియ్యం లబ్ధిదారులు కొమ్ము బక్కయ్య, ఎల్లమ్మ వారి కుటుంబ సభ్యులకు వచ్చినటువంటి సన్నబియ్యంను కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వారి ఇంట్లో వండించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు హాజరై సంపత్తి భోజనాన్ని స్వీకరించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదూరి కిషోర్ రెడ్డి మరియు మండల నాయకులు కొమ్ము బక్కయ్య కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు ఆధునిక సమాజంలో దళితవాడలో సంపత్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అందులో మీతో కలిసి భోజనం చేయటం శుభ పరిణామమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ ఎమ్మెల్యే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశానుసారం గురువారం ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేద సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గతంలో రేషన్ దుకాణం ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా చాలామంది దొడ్డు బియ్యాన్ని తినడానికి సుముఖత వ్యక్తం చేయాక ఇతరులకు విక్రయించే వారని సన్నబియ్యం మార్కెట్లో కొనుగోలు చేసి తినేవారన్నారు. ప్రభుత్వంపై మోయలేని భారం పడుతున్న పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినాలని సదుద్దేశంతో ఈ యొక్క సన్నబియాన్ని పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఏదైతే వాగ్దానాలు చేసిందో విడతల వారీగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అనుబంధ సంఘాల నాయకులు మాజీ గ్రామ వార్డు మెంబర్లు పి ఎస్ సి ఎస్ చైర్మన్ మరియు ఉపాధ్యక్షులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాల్గవ రోజుకు చేరిన తూర్పు జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు



**వరంగల్, మహా:** వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు గతంలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలు వెంటనే వారికి ఇవ్వాలని అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ వివిధ ప్రజా సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. వరంగల్ నగరం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో నిర్వహించిన తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరగా అట్టి రిలే నిరాహార దీక్షకు వివిధ ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున మద్దతు పలికాయి. ఈ సందర్భంగా డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు వేల ఇరువై లో దేశాయిపేట లక్ష్మి మెగా టౌన్ షిప్ లో నిరుపేద వరంగల్ తూర్పు జర్నలిస్ట్ లకు రెండు వందల డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగింది.

## భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి 2025'

- ఫరూక్ నగర్ మున్సిపాలిటీలో అవగాహన సదస్సు
- తమ భూమిపై యజమానికే పూర్తి హక్కులు
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి 2025' నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం, ఫరూక్ నగర్ మున్సిపల్ కార్యాలయములో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు



తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందు పరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



గురువారం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లో.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లో ముగిసింది. సెన్సెక్స్ 1,508.91 పాయింట్లు లేదా 1.96 శాతం లాభంతో 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయింట్లు లేదా 1.77 శాతం లాభంతో 23,851.65 వద్ద నిలిచాయి. సెక్‌మార్క్ కన్సల్టెన్సీ, ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ ట్రావెన్‌కోర్, ఓస్వాల్ ఆగ్రో మిల్స్, ఎస్ఎమ్ఎస్ లైఫ్ సైన్సెస్ ఇండియా, ఓస్వాల్ ఫెర్టిలైజర్స్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మొదలైన కంపెనీలు టాప్ గెజినర్స్ జాబితాలో చేరగా.. అక్మే ఫైనాన్స్ ట్రేడ్ ఇండియా, వికాస్ లైఫ్‌కేర్, రాజ్ ఆయిల్ మిల్స్, రోసెల్ ఇండియా, డైనమిక్ ప్రొడక్ట్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలోకి చేరాయి.

## భారత్ మూడేళ్ళలో ఆ దేశాలను అధిగమిస్తుంది: నీతి ఆయోగ్ సీఈఓ

రాబోయే మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ.. జర్మనీ, జపాన్ కంటే పెద్దదిగా ఉంటుంది. 2047 నాటికి రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని నీతి ఆయోగ్ సీఈఓ 'బీవీఆర్ సుబ్రహ్మణ్యం' న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అన్నారు. భారతదేశం ప్రపంచానికి విద్యా కేంద్రంగా మారగలదని, మిగతావన్నీ పక్కన పెడితే మన దేశంలోని ప్రజాస్వామ్యమే మనకు అతిపెద్ద ప్రయోజనమని బీవీఆర్ సుబ్రహ్మణ్యం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్దది. వచ్చే ఏడాది చివరి నాటికి మనం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండబోతున్నాము. ఆ తర్వాత ఏడాది మూడవ అతిపెద్దదిగా ఉంటామని ఆయన వివరించారు. తాజా ఐఎంఎఫ్ డేటా ప్రకారం, ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 4.3 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్లతో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటామని సుబ్రహ్మణ్యం అన్నారు. అయితే దీనికోసం న్యాయ సంస్థలు, అకౌంటింగ్



కంపెనీలతో పాటు.. దేశీయ కంపెనీలు ప్రపంచ అగ్రగాములుగా ఎదగడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. మధ్యఆదాయ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు.. తక్కువఆదాయ దేశాల సమస్యలకు చాలా తేడా ఉందని నీతి ఆయోగ్ సీఈఓ వెల్లడించారు. జపాన్ 15,000 మంది నర్సులను, జర్మనీ 20,000 మంది ఆరోగ్య కార్యకర్తలను భారతదేశం నుంచి తీసుకుంది. అంటే.. ఆ దేశాల్లో అవసరమైన స్థాయిలో పనిచేసేవారు లేదు. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైంది. భారతదేశం మాత్రం ప్రపంచానికి పనిచేసేవారిని అందిస్తోంది. ఇది మనదేశానికి ఉన్న అతిపెద్ద బలం అని ఆయన అన్నారు.



### హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో

## మరో లగ్జరీ ప్రాజెక్ట్

**హైదరాబాద్:** ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ రాఘవ.. తమ తాజా ప్రాజెక్ట్ 'సింక్ బై రాఘవ'ను ప్రకటించారు. ఈ ప్రీమియం లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉంది. హైదరాబాద్‌లో అత్యధిక డిమాండ్ కలిగిన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 7.19 ఎకరాల్లో విస్తరించి ఉన్న రాఘవ 'సింక్' ఐదు 61 అంతస్తుల టవర్లు కలిగి ఉంది. సింక్‌లోని ప్రతి రెసిడెన్షియల్ ఫ్లాట్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సౌకర్యాలను కలిగి ఉంటుంది. 'ది ఒయాసిస్' పార్టీ ప్రాంగణాలు, వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్స్, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో ప్రతి టవర్‌లో పికిల్‌బాల్ కోర్టులు, పార్టీ డెక్, యోగా డెక్‌తో కూడిన స్కై లాంజ్ కూడా ఉంది. అంతే కాకుండా వ్యాపార కేంద్రాలు, ప్రఖ్యాత విద్యా సంస్థలు, ఆసుపత్రులు కూడా దీనికి దగ్గరగా ఉన్నాయి. సింక్ బై రాఘవ కేవలం నివాస ప్రదేశం మాత్రమే కాదు, ఇది ఒక హై ఎండ్ ఆర్కిటెక్చరల్ అద్భుతం. చిన్న చిన్న అంశాల మీద కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ.. నాణ్యమైన మెటీరియల్స్ ఉపయోగించినట్లు.. రాఘవ మేనేజింగ్ డైరెక్టర్ హర్ష రెడ్డి పొంగులేటి అన్నారు. డిజైన్, ఫినిష్ , ఫీచర్స్ అన్నీ కూడా ప్రస్తుత జీవన విధానాలకు దగ్గరగా ఉన్నాయని పేర్కొన్నారు.

## పెట్టుబడి రంగంలో మార్పులు

### భారీగా పెరిగిన కొత్త డీమ్యాట్ అకౌంట్స్

**ముంబయి:** భారతదేశంలో పెట్టుబడి రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 84 లక్షలకు పైగా కొత్త డీమ్యాట్ ఖాతాలను జోడించింది. ఇది సంవత్సరానికి 20.5% వృద్ధిని సూచిస్తుంది. ప్రస్తుతం మొత్తం యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల సంఖ్య 4.92 కోట్లకు చేరింది. ఈ వృద్ధిలో గ్రో అనే బ్రోకరేజ్ సంస్థ ముందంజలో నిలిచింది. ఇది మొత్తం కొత్త ఖాతాలలో 40% కంటే ఎక్కువ భాగాన్ని సొంతం చేసుకుంది. దీంతో గ్రో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రోకరేజ్ వేదికగా నిలిచింది. ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం.. గ్రో చురుకైన క్లయింట్ల సంఖ్య 2024 మార్చిలో 95 లక్షల నుండి 2025 మార్చి నాటికి 1.29 కోట్లకు పెరిగింది. ఇది 36% వృద్ధిని సూచిస్తోంది. ఇది పరిశ్రమ సగటు వృద్ధి కంటే గణనీయంగా ఎక్కువ. గ్రో యొక్క మార్కెట్ వాటా 23.28% నుండి 26.26%కు పెరిగింది, ప్రతి నెలా స్థిరమైన పురోగతిని



నమోదు చేసింది. ఇతర బ్రోకరేజ్ సంస్థలతో పోలిస్తే, రెండో అతిపెద్ద బ్రోకర్ జీరోధా 5.8 లక్షల ఖాతాలను జోడించి, ఎన్ఎస్ఈ మొత్తం వృద్ధిలో 6.9% దోహదం చేసింది. ఏంజెల్ వన్ 14.6 లక్షల ఖాతాలను జోడించి 17.38% దోహదం చేసింది. వీటి మార్కెట్ వాటాలు వరుసగా 16% మరియు 15.38%గా ఉన్నాయి. 2025 జనవరిలో ఎన్ఎస్ఈ చురుకైన డీమ్యాట్ ఖాతాల సంఖ్య 5.02 కోట్లతో గరిష్ట స్థాయికి చేరింది. అయితే, ఆర్థిక సంవత్సరం చివరి రెండు నెలల్లో మార్కెట్ అస్థిరత కారణంగా స్వల్ప తగ్గుదల నమోదైంది.

**పెరుగుతున్న మహిళా పెట్టుబడిదారులు..**

గ్రో సగటు నెలవారీ క్లయింట్ వృద్ధి 3%గా ఉంది, ఇది పరిశ్రమ సగటు 1.74% కంటే ఎక్కువ. గ్రో యొక్క డిజిటల్‌ప్రధాన విధానం, సరళమైన వినియోగదారు అనుభవం, టైర్ II, III, IV నగరాల నుండి మొదటిసారి పెట్టుబడిదారులతో బలమైన అనుబంధం ఈ వృద్ధికి కారణాలుగా చెప్పవచ్చు. ఈ డేటా వ్యక్తిగత పెట్టుబడుల పెరుగుదలను సూచిస్తుంది, ఇందులో యువ, సాంకేతిక పరిజ్ఞానం గల తరం సులభమైన వేదికలు, పారదర్శక ప్రక్రియలు, సరళమైన ఆన్‌బోర్డింగ్‌ను ఎంచుకుంటోంది. కొత్త డీమ్యాట్ ఖాతాదారుల సగటు వయస్సు క్రమంగా తగ్గుతోంది, దాదాపు 30 ఏళ్లలోపు వారు ఎక్కువగా ఉన్నారు. అంతేకాక, మహిళా పెట్టుబడిదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రతి నలుగురు కొత్త పెట్టుబడిదారులలో ఒకరు మహిళగా ఉండటం ఆర్థిక భాగస్వామ్యంలో సానుకూల మార్పును సూచిస్తుంది.

## రూ.46.89 లక్షల స్కోడా కారు లాంచ్: పూర్తి వివరాలు

2024లో ప్రపంచ మార్కెట్లో అడుగుపెట్టిన అయిన రెండవ తరం స్కోడా కొడియాక్ ఎట్టకేలకు భారత దేశంలో లాంచ్ అయింది. ఇది లౌరిన్ & క్లెమెంట్ (L&K), స్పోర్ట్‌లైన్ అనే రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటి ధరలు వరుసగా రూ. 46.89 లక్షలు, రూ. 48.69 లక్షలు (ఎక్స్ షోరూమ్). 2025 స్కోడా కొడియాక్ కారు దాని మునుపటి మోడల్ కంటే కూడా చాలా అద్భుతంగా ఉంది. ఈ కారు ముందు భాగంలో సిగ్నేచర్ బటర్‌ఫ్లై గ్రిల్ ఉంటుంది. స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ అలాగే ఉంది. కొత్త ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లాంప్ సిగ్నేచర్‌లను పొందుతాయి. బంపర్ రెండు అంచులలో ఫంక్షనల్ ఎయిర్ వెంట్స్‌ను పొందుతుంది. 18 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో సీ షేప్ టెయిల్ లాంప్ వంటివన్నీ ఇక్కడ కనిపిస్తాయి. కొత్త కొడియాక్ దాని మునుపటి మోడల్ కంటే కొంత పెద్దదిగా ఉంటుంది. కొడియాక్ లోపలి భాగంలో 13 ఇంచెస్ ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10 ఇంచెస్ డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే,




టూ స్పోక్ స్టీరింగ్ వీల్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే మరియు ఆండ్రాయిడ్ ఆటో, 13 స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్, 3 జోన్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఇంజిన్ విషయానికి వస్తే.. 2025 కొడియాక్ కారులో 2.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 204 హార్స్ పవర్, 320 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. రెండు వేరియంట్లు ఆల్ వీల్ డ్రైవ్ సిస్టం పొందుతాయి. మైలేజ్ 14.86 కిమీ/లీ వరకు ఉంటుందని స్కోడా వెల్లడించింది.



## దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL



## నరుడా.. ఓ నరుడా.. డోనరుడా..!

**ఎలాన్ మస్క్.. ఈ పేరు ప్రపంచానికి పరిచయం అక్కర్లేని పేరు. ఆయన టెస్లా, స్పేస్ ఎక్స్ వంటి కంపెనీలకు అధిపతి. ఒక వ్యాపారవేత్తగానే కాకుండా ఆవిష్కరణ వేత్తగా కూడా పేరు సంపాదించారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరు మస్క్. అయితే తన వారసత్వం తనతో ఆగిపోకూడదనే తపన కూడా ఆయనలో ఎక్కువగానే ఉంది. ప్రపంచానికి తనలాంటి మేధావులు మళ్లీ మళ్లీ పరిచయం కావాలంటే ఏం చేయాలనే ఆలోచన కూడా ఆయనకు ఎప్పుడో వచ్చిందట. దీనిలో భాగంగా తన తర్వాత తరాన్ని తయారు చేసే పనిలో పడ్డారట ఎలాన్ మస్క్.**



### ఏం లేదు.. అంతా గాసిప్: మస్క్

**జపాన్ మహిళకు వీర్యం ఆఫర్ చేసినట్టు వచ్చిన కథనాల్ని మస్క్ కొట్టిపారేస్తున్నారు. ఇందులో ఎటువంటి వాస్తవం లేదని అంటున్నారు. డబ్ల్యూఎస్‌జే వెబ్‌సైట్ అనేది ఒక గాసిప్ వెబ్ సైట్ అని, అందులో గాసిప్ తప్పితే ఏమీ ఉండదని అంటున్నారు. అయితే స్పెర్మ్ డోనర్ అనే అంశం చాలా సీక్రెట్‌గానే ఉంచుతారు. మరి అటువంటప్పుడు మస్క్ ఎవరికైనా వీర్యాన్ని దానం చేసినా దానిని బహిరంగంగా చెప్పకునే అవకాశం ఉండదు. ఇటీవల కాలంలో తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ బహిరంగంగా పలువురు వ్యాఖ్యానించిన క్రమంలోనే ఈ వార్తను డబ్ల్యూఎస్‌జే పరిశోధానాత్మక కోణంలో ప్రచురించినట్లు తెలుస్తోంది.**

**ప్రపంచ జనాభా పెంచే పనిలో మస్క్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యాబినెట్ లో కీలక పదవిలో ఉన్న ఎలాన్ మస్క్.. తన వీర్యాన్ని దానం చేసే పనిలో ఉన్నారని తాజా కథనాల సారాంశం. ఒకవైపు డొనాల్డ్ ట్రంప్ తన కాస్ట్ కటింగ్ లతో ప్రపంచానికి నిద్రపట్టనివ్వకుండా చేస్తుంటే.. మస్క్ మాత్రం తన వీర్యాన్ని పంచి ప్రపంచ జనాభాను పెంచే పనిలో ఉన్నారట. దీనికి సంబంధించి అమెరికన్ వార్త పత్రిక వాల్ స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. మస్క్ కు బాగా తెలిసిన వాళ్లకు ఈ ఆఫర్ చేస్తూ ఉంటాడని, ఒకవేళ తెలియక పోయినా వారితో పరిచయం పెంచుకుని మరీ వారికి దగ్గరవుతూ ఉంటాడట. మేధావి వర్గం అనేది తర్వాత తరాలకు కూడా అందుబాటులో ఉండాలనే పదునైన సంకల్పంతో ఉన్న మస్క్ దీనికి పూనుకున్నట్లు పేర్కొంది. 'ఎక్స్'లో మహిళలకు దగ్గరవుతూ వారిని పిల్లల్ని కనమని ఆఫర్లు ఇస్తున్నాడని స్పష్టం చేసింది. ఇలా మస్క్ పిల్లల సంఖ్య పెరుగుతూ పోతూ ఉందని తెలిపింది.

**జనాభా సమతుల్యతను కాపాడే పనిలో..**

ఇప్పటికే 14 మంది పిల్లలకు తండ్రిగా ఉన్న ఎలాన్ మస్క్.. తన వారసత్వ సంపదగా ఒక దండునే తయారు చేయాలనే సంకల్పంతో ఉన్నాడని డబ్ల్యూఎస్జే తెలిపింది. తగ్గిపోతున్న జనన రేట్ల మానవ నాగరికతను అస్తిత్వంలో పడేస్తాయని మస్క్ బలంగా నమ్ముతున్నాడని, ఇది కూడా తన వీర్యాన్ని దానం చేస్తూ జనాభా సమతుల్యతను కాపాడుకునే క్రమంలో సాధ్యమైనంత మేర తన వంతు ప్రయత్నం చేస్తున్నాడనేది ఆ కథనం సారాంశం. ఇప్పటికే ఎంతోమంది మహిళలకు తన వీర్యాన్ని డోనర్ రూపంలో దానం చేసినట్లు తెలిపింది. దీనికి సంబంధించి వ్యవహారాలపై సీక్రెట్ ఒప్పందాలు మస్క్ చేసుకున్నట్లు ప్రచురించింది.

**జపనీస్ మహిళను ఇలా కలిసి..?**

క్రిప్టో కరెన్సీ ఇన్ఫ్లుయెన్సర్ అయిన జపాన్ మహిళ టిఫనీ ఫాంగ్ కు కూడా మస్క్ నేరుగా మెస్సేజ్ చేసి తన బిడ్డ (వీర్యం దానం చేయడం ద్వారా) కావాలా అని అడిగినట్టు డబ్ల్యూఎస్ జే పేర్కొంది. ఇది జరిగి ఏడాది అవుతుందని, మస్క్ ఆమెను ఎక్స్ లో ఫాలో అవ్వడం మొదలైన తర్వాత ఈ ఆఫర్ ఇచ్చాడట. ఆమెను మస్క్ ఫాలో అవ్వడంతో టిఫనీ ఫాంగ్ కు ఫాలోవర్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరిగి రెండు వారాల్లోనే 21 వేల డాలర్లను సంపాదించినట్లు ఆ కథనంలోని మరొక విషయం. అయితే మస్క్ ఆఫర్‌ను టిఫనీ ఫాంగ్ తిరస్కరించిందని, ఆమెకు అప్పటికే ఉన్న పిల్లల ఫోటోలను కూడా చూపించిందట.

**ఆష్లీ సెయింట్ క్లెయిర్ సంచలన ఆరోపణలు**

ఇటీవల రచయిత్రి, ఇన్ఫ్లుయెన్సర్ ఆష్లీ సెయింట్ క్లెయిర్.. మస్క్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తన బిడ్డకు మస్క్ తండ్రి అంటూ సోషల్ మీడియాలో వేదికగా పోస్టు పెట్టారు. ఆమె పోస్టుపై మస్క్ సమాధానం ఇస్తూ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఆ చిన్నారికి తండ్రి మస్క్ అని ఎక్స్‌లో పోస్టు చేశారు. తన బిడ్డ మస్క్‌కు 13వ సంతానమని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో.. తమ బిడ్డ భద్రతను, గోప్యతను దృష్టిలో ఉంచుకుని ఇన్ని రోజులు ఈ విషయం బయటపెట్టలేదని, మా ప్రైవసీకి ఎవరూ భంగం కలిగించవద్దంటూ కామెంట్స్ చేశారు. గతేడాది న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. తనకు పుట్టిన పిల్లలను, మాజీ భాగస్వామ్యులు ఉండేందుందుకు 14 వేల 400 స్క్వేర్ ఫీట్ కాంపౌడ్ లో ఒక పెద్ద భవనాన్ని నిర్మించి వారు బాగోగులు చూస్తున్నట్లు కూడా పేర్కొంది. ఆ ఇంటిని నిర్మించడం కోసం సుమారు 300 కోట్ల రూపాయిలు అయినట్లు తెలిపింది.

## భారతీయ రైల్వే @173

### మోనో, మెట్రో, లోకల్ రైళ్లతో దశలవారీగా అభివృద్ధి

అత్యాధునిక వందేభారత్, బుల్లెట్ రైళ్లతో మరింత ముందుకు...

ముంబై, థానే రైల్వే స్టేషన్లలో ఘనంగా 172వ వార్షికోత్సవ సంబరాలు హాజరైన ఎంపీ నరేష్ మస్కే...

రైల్వే అధికారులు, ప్రయాణికుల అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక సన్మానం

153లో ముంబై నుంచి తొలి రైలు పరుగులు..బుధవారంతో 172ఏళ్లు పూర్తి


దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఇండియన్ రైల్వే విజయ వంతంగా 172 సంవత్సరాలు (Indian railways marks 172nd anniversary) పూర్తిచేసుకుని 173వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్, థానేలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రయాణికుల అసోసియేషన్స్ సభ్యులు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఎంపీ నరేష్ మస్కే థానే స్టేషన్ మాస్టర్ కేశవ్‌తావడేతోపాటు రైల్వే అధికారులు, ప్రయాణికుల సంఘటన పదాధికారులను ప్రత్యేకంగా సన్మానించారు.

**బ్రిటిష్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్ ఆలోచనతో...**

దేశ ఆర్థిక రాజధానిగా, మహారాష్ట్ర రాజధాని ముంబై నగర అభివృద్ధికి అనేక కారణాలున్నప్పటికీ వాటిలో రైల్వేవ్యవస్థది ప్రధానపాత్ర. 1843లో మొదలై నేటి వరకూ రైల్వే దేశవ్యాప్తంగా విస్తరించింది. ముఖ్యంగా మోనో, మెట్రో రైళ్ల ప్రవేశం రైల్వే విస్తరణలో కీలక ముందడుగు. వీటితో పాటు ఇటీవలే ప్రారంభించిన అత్యాధునిక వందేభారత్ రైలు, త్వరలో ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్న ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్‌రైలు రైల్వే కిరీటంలో కలికితురాళ్లు. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ముంబై రవాణా వ్యవస్థలో కీలకమైన లోకల్ రైళ్ల గురించి కొన్ని వివరాలు తెలుసుకుందాం. అది 1843వ సంవత్సరం. ఏదో పని నిమిత్తం సైన్-భాండూప్ రోడ్డుపై వెళ్తున్న బ్రిటిష్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్‌కు హఠాత్తుగా ముంబైలోని ద్వీపాలన్నింటిని కలుపుతూ ఒక రైల్వే లైన్‌ను వేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన మనసులోకి వచ్చింది. అనుకున్నదే తడవుగా ఉన్నతాధికారులతో చర్చించి పనులు ప్రారంభించారు. కేవలం పదేళ్లలో పనులు పూర్తిచేశారు.

**పట్టాలెక్కిన తొలి రైలు...**

1853 ఏప్రిల్ 16వ తేదీ మొట్టమొదటి రైలు ముంబై నుంచి థాణేకి మధ్యాహ్నం 3.30 గంటలకు వి



జయవంతంగా బయలుదేరింది. అప్పటినుంచి రైల్వే ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది. ముంబై రవాణాలో బెస్ట్ బస్సులతో పాటు సబర్బన్ లోకల్ రైళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ఇవి 'ముంబై లైఫ్‌లైన్'లుగా పేరుపొందాయి. ఇక్కడ ప్రజలు నిరంతరం ఉరుకులు పరుగులతో బిజీగా ఉంటారు. వారి జీవన విధానానికి తగ్గట్లుగా లోకల్ రైళ్ల వ్యవస్థను రూపొందించారు. మూడు నుంచి అయిదు నిమిషాల తేడాతో నడిచే ఈ లోకల్ రైళ్లలో ప్రపంచంలోని ఎక్కడా లేని విధంగా ప్రతి రోజు సుమారు 65 లక్షలమందికిపైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.

**నాలుగింటికి అదనంగా మరో 2 ట్రాక్‌లు..**

నగరంలో సెంట్రల్ రైల్వే, వెస్టర్న్ రైల్వే హెడ్ క్వార్టర్లున్నాయి. సెంట్రల్ రైల్వే పరిధిలో మెయిన్ (ప్రధాన), హార్బర్, ట్రాన్స్ హార్బర్, వెస్టర్న్‌రైల్వే పరిధిలో వెస్టర్న్ సబర్బన్ లోకల్‌తోపాటు మోనో, మెట్రో రైల్వే మార్గాలలో రైళ్లు నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో లోకల్ రైల్వేస్టేషన్లను ఆనుకని వివిధ ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. ఇతర నగరాలలో మామూలుగా ఒకటి వెళ్లేందుకు, మరోటి వచ్చేందుకు ఇలా అప్, డౌన్ మార్గాలు (రైల్వేట్రాకులు) ఉంటాయి. కానీ లోకల్ రైలు సేవల కోసం మాత్రం ప్రత్యేకంగా నాలుగు ట్రాక్‌లు ఉన్నాయి. దీంతో స్లో, ఫాస్ట్ ఇలా రెండు రకాల లోకల్ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీంతో దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లకు పెద్ద అంతరాయం లేకుండా పోయింది. అదే విధంగా లోకల్ రైళ్ల వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు అయిదు, ఆరో ట్రాక్‌లు కొన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చాయి. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. సాధారణంగా లోకల్ రైళ్లన్నీ డైరెక్ట్ కరెంట్ (డిసి)పై నడుస్తాయి. తరువాతి కాలంలోనుంచి ఆల్టర్‌నేట్ కరెంట్ (ఎసి)కి మార్చారు.

**చారిత్రక ఘట్టాలు...**

ప్రారంభంలో ముంబై ప్రజలు రైళ్లను 'బకరా గాడీ'లని పిలిచేవారు. 1853లో మొదటి రైలు ప్రారంభం తర్వాత 1856లో మొట్టమొదటి రైల్వే టైంటేబుల్ రూపొందించారు. 1886 నుంచి ఫ్లాట్‌ఫారం టిక్కెట్ల విక్రయం ప్రారంభించారు. 1874లో సైన్ రైల్వేస్టేషన్ నిర్మాణం, 1880లో ముంబై-కళ్యాణ్ రెండు వైపుల రైల్వే సేవలను ప్రారంభించారు. దేశంలోని చారిత్రక కట్టడాల్లో ఒకటైన నాటి విక్టోరియా టర్మినస్ 'నేటి ఛత్రపతి శివాజీ టర్మినస్)ను 1889లో, 1890లో డోంబివలి రైల్వేస్టేషన్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. సర్వీసులను మరింత వేగవంతం చేసేందుకు 1929లో ముంబై-కళ్యాణ్‌ల మధ్య రైల్వేలైన్లను విద్యుదీకరించారు.

## రాజ్‌తరుణ్ పేరెంట్స్‌ను ఇంట్లోకి రానిచ్చిన లావణ్య



**హైదరాబాద్:** కోకాపేటలోని రాజ్‌తరుణ్ ఇంటివద్ద జరిగిన హైడ్రామాకు తెరపడింది. రాజ్ తరుణ్ తల్లిదండ్రులను ఇంట్లోకి రానివ్వని లావణ్య నేడు (ఏప్రిల్ 17) ఉదయం మనసు మార్చుకుంది. వారు ఇంట్లోకి వచ్చేందుకు ఓకే చెప్పింది. దీంతో రాజ్‌తరుణ్ పేరెంట్స్‌ను పోలీసులు ఇంట్లోకి పంపించారు. కాగా సూరారంలో ఉంటున్న రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు అక్కడ అద్దె ఇంట్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కుమారుడి ఇంటికి వచ్చారు. తీరా వచ్చి చూస్తే ఆ ఇంట్లో లావణ్య ఉంటోంది. వారిని లోపలకు రానివ్వకుండా అడ్డుకుంది. అంతేకాకుండా రాజ్‌తరుణ్ పేరెంట్స్ పదిమందితో వచ్చి తనపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను గెంటేయడానికే వచ్చారని ఆరోపించింది. దీంతో రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు ఇంటి బయటే ఉండిపోయారు. కొడుకు కష్టార్జితంతో కొన్న ఇంట్లోకి రానివవడం లేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీసుల జోక్యంతో వారు విల్లాలో అడుగుపెట్టారు. ఇదిలా ఉంటే రాజ్‌తరుణ్, లావణ్య, అరియానా గ్లోరీ ఫోన్ కాల్ ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. అందులో అరియానా.. నా ఇంట్లో నేను చెప్పేశా.. ఈ అబ్బాయి మన ఫ్యామిలీ మెంబర్. ఇకపై నాతోనే కలిసి జీవిస్తాడని చెప్పాను. మరి నీ లైఫ్‌లో నేనేంటో చెప్పు? అని రాజ్‌తరుణ్‌ను నిలదీసింది. అతడు నీకు ఫ్రెండ్‌గా ఉంటాడని లావణ్య అంటుంటే.. నాకు ఫ్రెండ్ కాదు, ఫ్రెండ్ కంటే ఎక్కువ అని అరియానా పేర్కొంది. ఫ్రెండ్ కాకపోతే మీ మధ్య ఏముందో చెప్పండి. రిలేషన్‌లో ఉన్నారా? ప్రేమలో ఉన్నారా? పెళ్లి చేసుకుంటారా? ఏంటో చెప్పండి అని లావణ్య నిలదీసింది. దానికి మాత్రం అరియానా క్లారిటీ ఇవ్వలేదు.

# శ్రీలీలతో స్టెప్పులు..

## అతని జన్మ ధన్యమైందంటున్న నెటిజన్స్!



టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తోన్న హీరోయిన్ శ్రీలీల. ఇటీవల నితిన్ సరసన రాబిన్‌హుడ్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో రాణించలేకపోయింది. అయితే శ్రీలీల ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజతో రెండోసారి జతకట్టింది. మాస్ జాతర పేరుతో వస్తోన్న మూవీలో హీరోయిన్‌గా కనిపించనుంది. గతంలో ధమాకా చిత్రంలో రవితేజ సరసన శ్రీలీల నటించిన సంగతి తెలిసిందే. అయితే శ్రీలీల డ్యాన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పుష్ప 2 కిస్సిక్ సాంగ్‌తో అభిమానులను ఓ ఊపు ఊపేసింది. హీరోలతో పోటీ పడి మరి తన స్టెప్పులతో అదరగొడుతుంది. శ్రీలీలతో డ్యాన్స్ చేయడమంటే మామూలు ఎనర్జీ సరిపోదు అనేలా స్టెప్పులతో ఆలరిస్తుంది. అలా సరదాగా స్టెప్పులతో అదరగొట్టిన ఈ ముద్దుగుమ్మ డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అదేంటో చూసేయండి. అయితే తాను సరదాగా డ్యాన్స్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఓ ఈవెంట్‌కు వెళ్లిన ముద్దుగుమ్మ బయటికి వస్తున్న సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డ్‌తో ఓ బాలీవుడ్ పాటకు కాలు కదిపింది. దీనికి సంబంధించిన వీడియోను ఓ నెటిజన్స్ ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. శ్రీలీలతో డ్యాన్స్ చేయడం అతని జీవితంలో మరిచిపోలేదని రాసుకొచ్చింది. ఈ క్షణాలు అతని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాడని పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ఇక శ్రీలీల సినీ కెరీర్ విషయానికొస్తే.. కన్నడ చిత్రం కిస్ (2019)తో శ్రీలీల మరపురాని అరంగేట్రం చేసింది. పెళ్లి సందడి (2021)లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల.. భగవంత్ కేసరి (2023), స్కంద (2023), ఆదికేశవ (2023), గుంటూరు కారం (2024) చిత్రాల జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తోంది.




## సూర్య యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి

### రన్ టైమ్ కాస్తా ఎక్కువే!

కోలీవుడ్ సూపర్ స్టార్ సూర్య నటిస్తోన్న తాజా చిత్రం రెట్రో. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తుచన్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో బుట్టబొమ్మ పూజా హేగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కంగువా తర్వాత సూర్య నటించిన మూవీ కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సూర్యకు చెందిన 2డీ ఎంటర్‌టెయిన్‌మెంట్, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్‌కు చెందిన స్టోన్ బెంచ్ సంస్థ కలిసి నిర్మిస్తున్నాయి తాజాగా ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ పూర్తయింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్ పొందినట్లు మేకర్స్ వెల్లడించారు. రెట్రో సినిమా నిడివి (రన్‌టైమ్) దాదాపు రెండు గంటల 48 నిమిషాలుగా ఉండనుంది. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అభిమాలను అలరించనుంది. ఈ చిత్రంలో కరుణాకరన్, జోజూజార్జ్, సుజిత్ శంకర్, నాజర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం కార్మికుల దినోత్సవం సందర్భంగా మే డే రోజున తెరపైకి రానుంది.

## సలార్ హీరోకు అరుదైన గౌరవం..

### సీఎం చేతుల మీదుగా అవార్డ్




సలార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'ఆడుజీవితం (ది గోట్ లైఫ్). గతేడాది ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఉపాధి కోసం అరబ్ దేశాలకు వెళ్లిన వారి నిజ జీవితాల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా ఈ మూవీని తెరకెక్కించాడు. అయితే తాజాగా ఈ సినిమా కేరళ రాష్ట్ర అవార్డుల్లో సత్తాచాటింది. ఈ సినిమాలో నటనకు గానూ పృథ్వీరాజ్ సుకుమారన్‌కు బెస్ట్ యాక్టర్ అవార్డ్ వరించింది. అంతేకాకుండా ఈ చిత్రం ఏకంగా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకుని సత్తా చాటింది. కేరళ సీఎం పినరయి విజయన్ చేతుల మీదుగా ఆయన అవార్డ్ అందుకున్నారు. తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక గ్రాండ్‌గా జరిగింది. కాగా.. పృథ్వీరాజ్ తండ్రి, లెజెండరీ సుకుమారన్ ఉత్తమ నటుడిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డు అందుకున్న మొదటి వ్యక్తి కావడం మరో విశేషం. ఆ తర్వాత ఈ టైటిల్‌ను మోహన్‌లాల్ సొంతం చేసుకున్నారు. అంతకుముందే 2006లో పృథ్వీరాజ్ కేవలం 24 సంవత్సరాల వయసులో వాస్తవమ్ చిత్రంలో నటనకు ఈ అవార్డును అందుకున్నారు. ఈ ఘనత సొంతం చేసుకున్న అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. దాదాపు ఇరవై సంవత్సరాల మరోసారి ఆయనను అవార్డ్ వరించింది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



## ఐపీఎల్‌లో వెయ్యి పరుగులు.. రెండో బ్యాటర్‌గా హెడ్ రికార్డు



ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగి ఆడుతున్న సన్‌రైజర్స్ ఓపెనర్ ట్రావిస్ హెడ్రికార్డు నెలకొల్పాడు. ఈ ఎడిషన్‌లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్నాడు. రెండో బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. బంతులు తీసుకున్నాడంతే. 575 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరాడీ చిచ్చరపిడుగు. గురువారం ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో 27 పరుగుల చేసిన హెడ్.. ధౌజండ్‌వాలా అనిపించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో తక్కువ బంతుల్లోనే వెయ్యి రన్స్ చేసిన ఆటగాళ్లు ఐదుగురు ఉన్నారు. ఈ జాబితాలో కరీబియన్ క్రికెటర్ ఆండ్రూ రస్సెల్‌అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడుతున్న ఈ డేంజరస్ బ్యాటర్ కేవలం 545 బంతుల్లో ఈ మైలురాయికి చేరుకున్నాడు. హెడ్ రెండో స్థానంలో ఉండగా.. హెన్రిచ్ క్లాసెన్, వీరేంద్ర సెహ్వాగ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్.. వరుసగా 3, 4, 5 స్థానాల్లో ఉన్నారు. సన్‌రైజర్స్ తరఫున విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతున్న క్లాసెన్ 594 బంతుల్లో 1,000 రన్స్ కొట్టాడు. మాజీ ఓపెనర్ వీరూ 604 బంతులు తీసుకున్నాడు. మ్యాక్సీ 610 బంతుల్లో వెయ్యి పరుగులు సాధించాడు.

## సన్‌రైజర్స్‌కు షాకిచ్చిన ముంబై

# పాండ్యా సేన ఖాతాలో మూడో విజయం


ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్(SRH) నిలకడలేమితో భారీ మూల్యం చెల్లించుకుంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలమై ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. వాంఖడేలోని స్లో పిచ్ మీద ముంబై బౌలర్ల ధాటికి స్టార్ ఆటగాళ్లు చేతులెత్తేయగా ఓపెనర్ అభిషేక్ శర్మ(40), హెన్రిచ్ క్లాసెన్(37)లు అద్భుతంగా ఆడారు. 163 పరుగుల ఛేదనలో విల్ జాక్స్(36), హార్దిక్ పాండ్యా(21) ధనాధన్ ఆడారు. కమిన్స్(326) కీలక సమయాల్లో వికెట్లు తీసినా లాభం లేకపోయింది. 18 పరుగులతో అజేయంగా నిలిచిన తిలక్ వర్మ జట్టుకు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. సొంతమైదానంలో ముంబై ఇండియన్స్ గర్జించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన ఆత్మవిశ్వాసంతో.. సన్‌రైజర్స్‌ను చిత్తు చేసింది. మొదట హైదరాబాద్‌ను 162కే కట్టడి చేసిన ముంబై స్వల్ప లక్ష్యాన్ని ఛేదించింది. షమీ, కమిన్స్.. తొలి రెండు ఓవర్లలో 7 రన్స్ ఇచ్చారు. అయితే.. షమీ వేసిన మూడో ఓవర్లో రెండు సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్ శర్మ(26)ను కమిన్స్ ఔట్ చేశాడు. దాంతో, 32 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. ఆ తర్వాత రియాన్ రికెల్టన్(31), విల్ జాక్స్(36)లు సాధికారికంగా ఆడి రెండో వికెట్‌కు 37 పరుగులు జోడించారు. 21 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద జీషన్ అన్సారీ బౌలింగ్‌లో ఔటైన రియాన్ నో బాల్‌తో బతికిపోయాడు. అయితే.. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్(26) ధాటిగా ఆడి లక్ష్యాన్ని కరిగించాడు. మూబో వికెట్‌కు జాక్స్‌తో 52 రన్స్ రాబట్టి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అయితే..13వ ఓవర్లో సూర్యను ఔట్ చేసిన కమిన్స్ ఈ జోడీని విడదీశాడు. అప్పటికి ముంబై విజయానికి 44 బంతుల్లో 42 రన్స్ కావాలంతే. క్రీజులో పాతుకుపోయిన జాక్స్‌ను సైతం ఔట్ చేసిన కమిన్స్ సన్‌రైజర్స్ అభిమానుల్లో ఆశలు రేపాడు. కానీ, హార్దిక్ పాండ్యా(21) తిలక్ వర్మ(18)లు పట్టుదలగా ఆడారు. కమిన్స్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన పాండ్యా.. హర్షల్ పటేల్ ఓవర్లో 6, 4 సంధించాడు. విజయానికి ఒక్క పరుగు అవసరం కాగా.. పాండ్యా వెనుదిరిగగా.. నమన్ ధిర్(0) ఎల్బీగా ఔటయ్యాడు. అయితే.. తికల్ అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. శుభారంభం దక్కినా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు వాంఖడేలో తడబడ్డారు. ముంబై ఇండియన్స్ బౌలర్ల ధాటికి భారీ షాట్లు ఆడలేకపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ(40) మెరుపు ఆరంభాన్ని ఇవ్వడంతో మరోసారి భారీ స్కోర్ ఖాయం అనిపించింది. కానీ, పవర్ ప్లే తర్వాత ముంబై బౌలర్లు అనూహ్యంగా పుంజుకొని.. వరుసగా వికెట్లు తీశారు. ఇషాన్ కిషన్(2) మరోసారి విఫలమవ్వగా, నితీశ్ రెడ్డి(19) స్లో పిచ్ మీద పెద్ద షాట్లు ఆడలేకపోయారు. అయితే.. హెన్రిచ్ క్లాసెన్(37) ఆఖర్లో అనికేత్ వర్మ (18 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. చాహర్ బౌలింగ్‌లో ఈ కుర్ర హిట్టర్ వరుసగా 6, 4, 4, 6 బాదడంతో స్కోర్ 130 దాటింది. 160 దాటించారు. పాండ్యా వేసిన 20 ఓవర్లో అనికేత్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. ఆఖరి బంతిని కెప్టెన్ కమిన్స్(8 నాటౌట్) లెగ్ సైడ్ పడిన బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేయగలిగింది. ఆఖరి మూడు ఓవర్లలో 47 రన్స్ రావడంతో ముంబైకి హైదరాబాద్ మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది.

### గ్లెన్ ఫిలిప్స్‌కు ప్రత్యామ్నాయ ఆటగాడు అతడే..!



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో టేబుల్ సెకెండ్ టాపర్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్ తమ గాయపడిన ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్‌కు ప్రత్యామ్నాయ ఆటగాడిగా శ్రీలంక పరిమిత ఓవర్ల మాజీ కెప్టెన్ దసున్ షనకను ఎంపిక చేసుకుంది. షనక 2023 సీజన్‌లో కూడా గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఈ సీజన్ మెగా వేలంలో షనక అన్ సోల్డ్‌గా మిగిలిపోయినప్పటికీ.. ఫిలిప్స్ గాయపడటంతో అతనికి అవకాశం వచ్చింది. షనక త్వరలోనే గుజరాత్ టైటాన్స్‌తో జతకడతాడని సమాచారం. షనక 2023 సీజన్‌లో గుజరాత్ తరఫున 3 మ్యాచ్‌లు ఆడి కేవలం 26 పరుగులే చేశాడు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన షనకకు ఆ సీజన్‌లో బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. 2023 సీజన్‌లో గుజరాత్ హార్దిక్ పాండ్యా నేతృత్వంలో రన్నరప్‌గా నిలిచింది.

## ఐపీఎల్ థీమ్‌తో వివాదాస్పద యాడ్.. 'ఉబెర్'ను హైకోర్టుకు ఈడ్చిన ఆర్సీబీ






ఐపీఎల్ 18వ సీజన్‌లో అదరగొడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. ఏప్రిల్ 18న పంజాబ్ కింగ్స్‌తో జరుగబోయే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది రజత్ పాటిదార్ బృందం. ఈ నేపథ్యంలో ఫ్రాంచైజీ అనూహ్యంగా హైకోర్టును ఆశ్రయించింది. ఉద్దేశపూర్వకంగా తమ జట్టును అవమానపరిచే యాడ్‌ను రూపొందించిన 'ఉబెర్' కంపెనీపై కేసు నమోదు చేసింది. బైక్ ట్యాక్సీ సేవల్నిగొప్పగా చూపించేందుకు ఉబెర్ తీసుకొచ్చిన కొత్త యాడ్ తమను కించపరిచేలా యాడ్ ఉందని.. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆర్సీబీ యాజమాన్యం కోర్టును కోరింది. ఇంతకూ ఆ యాడ్‌లో ఏముందంటే..? ఉబెర్ కంపెనీ తాజాగా 'Baddies in Bengaluru' అనే పేరుతో రూపొందించింది. అందులో సన్‌రైజర్స్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ నటించాడు. అందులో హెడ్ ఉబెర్ మోటో హెల్మెట్ ధరించి బైక్ ట్యాక్సీ మీద వెళ్తూ.. 'నా పేరు ట్రావిస్ హెడ్. మేము హైదరాబాదీలం' అని చెబుతాడు. కాసేపటికి మరో వ్యక్తితో కలిసి బెంగళూరులోని స్టేడియానికి వెళ్తాడు.. బైక్ ట్యాక్సీ బుక్ చేసుకోగా.. 3 నిమిషాలు పడుతుందనే మెసేజ్ వస్తుంది. దాంతో, హెడ్ గబగబా స్ప్రే పెయింట్ తీసుకుంటాడు. ఎవరు మీరు అని సెక్యూరిటీ గార్డ్ అడిగితే.. మేము ప్రొడక్షన్ అని చెప్పి ఇద్దరూ స్టేడియంలోపలికి వెళ్తారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com